రామాంజనేయ దస్తావేజు లేఖరి
కె.నరసింహా చారి. 9866471343
రామగుండం సబ్ రిజిస్టర్ ఆఫీస్ ఎదురుగ
డాక్యుమెంట్ రైటర్
రిజిస్ట్రేషన్లు, E.C లు,
దస్తావేజుల నకల్, మార్కెట్ వ్యాల్యు,
మ్యారేజ్ రిజిస్ట్రేషన్లు చేయబడును.

T/TG/2024/0523/7229/1544

# ఆకాంక్ష

తెలుగు డైలీ దినపత్రిక

రిపోర్టర్లు కావలెను
'ఆకాంక్ష' దినపత్రికలో పని చేయడానికి స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను
Web Site : akankshanews.com
: akankshanewsdaily@gmail.com
ఆకాంక్ష దైలీ దినపత్రిక
స్టాఫ్ రిపోర్టర్లు
నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను
ఎడిటర్ : పెనగొండ సతీష్, సెల్ : 8333818121
చీఫ్ ఎడిటర్ దాట్ల జెమ్సరెడ్డి సెల్ : 9059188532

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 03 ఎడిటర్ :పెనుగొండ సతీష్ శుక్రవారం 18 ఏప్రిల్ 2025 పేజీలు 4 వెల 5.00

## ప్రధాని మోదీ అమరావతి పర్యటన ఖరారు..



అమరావతి, ఏప్రిల్ 17 : ఏపీ రాజధాని అమరావతిలో ప్రధాని మోదీ పర్యటించబోతున్నారు. అమరావతి నిర్మాణాల పునఃప్రారంభోత్సవానికి ప్రధాని హాజరుకానున్నారు. ఆయన పర్యటన షెడ్యూల్ ఖరారయింది. మే 2వ తేదీ అమరావతికి మోదీ రానున్నారు. ఆ రోజు సాయంత్రం 4 గంటలకు రాజధాని పనులను మోదీ ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమం కోసం

2 లో

## వక్ఫ్ చట్టానికి బ్రేకులు

### స్టేటస్ కో విధించిన సుప్రీం కోర్టు




న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 : కేంద్ర ప్రభుత్వానికి సుప్రీం కోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది.. ఇటీవల రాష్ట్రపతి ఆమోదముద్ర వేసిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును తాము మళ్లీ ఆదేశాలు ఇచ్చేంతవరకు అమలు చేయవద్దని ఆదేశించింది సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆధ్వర్యంలోని త్రిసభ్య ధర్మాసనం గురువారం ఆదేశించింది.. .. ఆ బిల్లు అమలుపై స్టేటస్ కో విధించింది. కాగా, ఈ బిల్లుపై నిన్న వాదనలు జరగగా,నేడు దానిపై మరోసారి ముగ్గురు న్యాయమూర్తుల బెంచ్ ముందు పలు వాదనలు జరిగాయి.

2 లో

## కంచె గచ్చబౌలి భూములను కాపాడాం

### – పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపణ



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, ఏప్రిల్ 17 : కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని ప్రైవేటుపరం చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ అన్నారు. ప్రైవేటు వ్యక్తిపరం అవుతున్న భూములను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుకుందని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలా అప్పనంగా భూములను అమ్మడం జరగలేదని అన్నారు.గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఏఐ ఫేక్ వీడియోలు చూసి ప్రధాని మోదీ కూడా పొరపాటు–పడ్డారన్నారు. ఫేక్ వీడియోలు అని తెలిశాక.. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఎక్స్‌లో పెట్టిన వీడియోలు తొలగించినట్లు చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చాక కూడా భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. గత భారాస ప్రభుత్వం హైదరాబాద్ చుట్టూ వేల ఎకరాల భూములను విక్రయించింది. కేటీ–ఆర్ తన అనుయాయులకు వేల ఎకరాలను అప్పనంగా కట్టబెట్టారు. ఎకరం రూ.100 కోట్లు– పలికే భూములను రూ.30 లక్షలకే విక్రయించారు. భారాస ప్రభుత్వానికి హైకోర్టు ఎన్నోసార్లు మొట్టికాయలు వేసిందని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు.



### జపాన్ పర్యటనలో

## తొలిరోజే కీలక ఒప్పందం



- వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ ఆసక్తి
- ఫ్యూచర్ సిటీలో వేయికోట్ల పెట్టుబడికి అంగీకారం
- సింఎం రేవంత్‌తో కంపెనీ ప్రతినిధుల భేటీ

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, ఏప్రిల్ 17 : సీఎం రేవంత్ రెడ్డి బృందం జపాన్ పర్యటనలో తొలి రోజునే కీలకమైన పెట్టుబడుల ఒప్పందం కుదిరింది. జపాన్‌కు చెందిన వ్యాపార దిగ్గజం మారుబెనీ కంపెనీ తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చింది. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నెక్స్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసేందుకు మారుబేని కంపెనీ సంసిద్ధత తెలిపింది.టోక్యోలో ఆ కంపెనీ ప్రతినిధులు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని కలుసుకున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు, పెట్టుబడులపై చర్చించారు. దాదాపు రూ.1,000 కోట్ల ప్రారంభ పెట్టుబడితో మారుబెని కంపెనీ ఈ ప్రాజెక్టును చేపట్టనుంది. దశల వారీగా ఫ్యూచర్ సిటీలో 600 ఎకరాల్లో ప్రపంచ స్థాయి, నెక్స్ట్ జనరేషన్ ఇండస్ట్రియల్ పార్క్ ను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు తయారు చేసుకుంది. అందుకు సంబంధించిన లెటర్ ఆఫ్ ఇంటెంట్‌పై ముఖ్యమంత్రి సమక్షంలో ప్రభుత్వ అధికారులు, కంపెనీ ప్రతినిధులు సంతకాలు చేశారు. జపాన్ కంపెనీలతో పాటు ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు హైదరాబాద్‌లో తమ తయారీ ఎలాంట్లను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఈ ఇండస్ట్రియల్ పార్క్ అభివృద్ధి చేస్తారు. దీంతో దాదాపు రూ. 5,000 కోట్లకు పైగా పెట్టు–బడును ఆకర్షించే అంచనాలున్నాయి.

2 లో

## రాష్ట్రంలో అభివృద్ధికి ఊతమివ్వండి

- మెట్రో విస్తరణకు రూ.11,693 కోట్లు రుణమివ్వండి
- జైకా ప్రతినిధులతో సింఎం రేవంత్ భేటీ



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, ఏప్రిల్ 17 : రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు నిధులను సమీకరించేందుకు తెలంగాణ ప్రభుత్వం జైకాతో చర్చలు జరిపింది. జపాన్ లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం గురువారం జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ జైకా ఉన్నత యాజమాన్యంతో సమావేశమైంది. ముఖ్యమంత్రితో పాటు– ప్రభుత్వ ఉన్నతాధికారులు జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ షోహెయ్ హరా, ఆ సంస్థ సీనియర్ మేనేజర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మెట్రో రైలు రెండో దశ, మూసీ పునరుజ్జీవనం, రీజనల్ రింగ్ రోడ్డు నుంచి అవుటర్ రింగ్ రోడ్డుకు అనుసంధానించే రేడియల్ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఆర్థిక సాయం అందించాలని జైకాను కోరింది. పెట్టుబడిదారులను ఆకర్షించేలా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సానుకూల విధానాలు, ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానంగా హైదరాబాద్ను అత్యంత ఆకర్షణీయమైన నగరంగా అభివృద్ధి చేసేందుకు చేపట్టిన మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల గురించి ముఖ్యమంత్రి ఈ సమావేశంలో వివరించారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా రూ. 24,269 కోట్ల అంచనాలతో చేపట్టనున్న మెట్రో రైలు రెండో దశ ప్రతిపాదనలు ఇప్పటికే కేంద్రం తుది పరిశీలనలో ఉన్నాయని జైకా బృందానికి వివరించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమయ్యే వ్యయంలో 48 శాతం.. అంటే రూ.11,693 కోట్లు–. రుణం అందించి మద్దతు ఇవ్వాలని కోరారు. భారత ప్రభుత్వ విదేశీ రుణ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం ఖచ్చితంగా పాటిస్తుందని చెప్పారు. మెట్రో తో పాటు– మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు మరియు కొత్త రేడియల్ రోడ్లకు నిధులు సమకూర్చాలని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్ నగరాన్ని న్యూయార్క్, టోక్యో లాంటి ప్రపంచ నగరాలతో సమానంగా అభివృద్ధి చేయాలనే తన ఆలోచనలను ముఖ్యమంత్రి వారితో పంచుకున్నారు. జైకాకు, తెలంగాణతో ఏళ్లకేళ్లుగా

2 లో



### రెండోరోజూ వక్ఫ్ చట్టంపై

## కొనసాగిన విచారణ

- చట్టసవరణకు ముందు అనేక చర్చలు జరిగాయి
- పూర్తి వివరాలు అందించేందుకు వారం సమయం కోరిన ప్రభుత్వం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 17 : పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ.. దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు గురువారం విచారణ చేపట్టింది. అందులోభాగంగా సుప్రీంకోర్టులో వాదనలు ప్రారంభమైనాయి. అయితే వక్ఫ్ చట్టంలోని కొన్ని అంశాలపై స్టే ఇస్తూ మధ్యంతర ఉత్త ర్వులు ఇస్తామని బుధవారం సిజెఐ ధర్మాసనం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కేంద్రం ప్రభుత్వం తరపున ఎస్ జి తుషార్ మెహతా వాదిస్తున్నారు. ఆ క్రమంలో కొన్ని సెక్షన్లను మాత్రమే చదివి నిర్ణయం తీసుకోవద్దని ఆయన ధర్మాసనాన్ని కోరారు. ఈ విషయంలో అనేక సవరణలు,కమిటీల ఏర్పాట్లు–,లక్షల సంఖ్యలో అభ్యర్థనలు ఉన్నాయని గుర్తు చేశారు. గ్రామాలకు గ్రామాలను వక్ఫ్ ఆస్తులుగానూ, వ్యక్తిగత ఆస్తులను తీసుకున్నారని వివరించారు. ఇది ప్రజలపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. ప్రత్యక్షంగా గానీ పరోక్షంగా గానీ స్టే ఇవ్వడం కఠినమైన నిర్ణయం అని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో దయచేసి తనకు ఒక వారం సమయం ఇవ్వాలని ధర్మాసనాన్ని

2 లో

### ప్రభుత్వాన్ని కూల్చాల్సిన

## ఖర్మ మాకు లేదు

- ప్రజలే విసిగిపోయి కూల్చడానికి సిద్ధం ఉన్నారు
- సుప్రీం తీర్పుతో సర్కార్ కళ్లు తెరవాలి
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, ఏప్రిల్ 17 : తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్‌ను కూల్చే ఆలోచన తమకు లేదని... అవసరమైతే ప్రజలే కూలుస్తారని, మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలే ఆగ్రహంగా ఉన్నారని చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చెప్పింది నిజమేనన్నారు. కాంగ్రెస్ సర్కార్‌ను కూలగొట్టేందుకు ప్రజలే చందాలు కూడా ఇస్తామంటున్నారని చెప్పారు. కానీ ఐదేళ్లు రేవంతే సీఎంగా ఉం డాలని తాను కోరుకుంటున్నానని చెప్పారు. ఈ దిక్కుమాలిన ప్రభుత్వాన్ని కూలగొట్టాల్సిన కర్మ కానీ అవసరం కానీ తమకు లేదన్నారు. సీఎంకు దమ్ముంటే సెక్యూరిటీ లేకుండా గ్రామాల్లోకి రావాలి... అపుడే జనం ఏమనుకుంటున్నారో తెలుస్తదన్నారు. కొందరు పోలీసులు రేవంత్ రెడ్డి సైన్యంలా పనిచేస్తున్నారని అన్నారు. ఇష్టానుసారం కేసులు పెట్టిన వారిపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు. రేవంత్ రెడ్డి ప్రైవేట్ సైన్యంలా పనిచేస్తే పోలీసులు ఊచలు లెక్కించాల్సి వస్తదని హెచ్చరించారు.

2 లో

# జపాన్ పర్యటనలో తొలిరోజే కీలక ఒప్పందం



మొదటిపేజీ తరువాయి

మారుబేని ఇండస్ట్రియల్ పార్క్ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గ్రీన్ ఫార్మా, ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాలపై దృష్టి పెడుతుంది. అధునాతన తయారీ రంగాల్లో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు- నైపుణ్యం కలిగిన ఉపాధి అవకాశాలను సృష్టించాలనే తెలంగాణ లక్ష్యాలకు అనుగుణంగా ఈ ప్రాజెక్టు చేపడుతారు. చర్చల సందర్భంగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో కొత్తగా అభివృద్ధి చేస్తున్న ఫ్యూచర్ సిటీకి మారుబేనికి స్వాగతం పలికారు. ఫ్యూచర్ సిటీలో అభివృద్ధి చేసే మొట్టమొదటి పార్కు ఇదేనని అన్నారు. దీంతో తెలంగాణలో దాదాపు 30 వేల ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు అందుబాటు-లోకి వస్తాయని, జీవనోపాధి మెరుగుపడు తుందని అన్నారు. తెలంగాణలో వ్యాపారానికి అనువైన అవకాశాలున్నాయని మారుబేనికి ప్రభుత్వం తరఫున తగినంత మద్దతు ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. దేశంలోనే మొట్టమొదటి నెట్ జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతుందని, అందులో మారుబేని పెట్టుబడులకు ముందుకురావటం సంతోషంగా ఉందన్నారు. భారత దేశంతో జపాన్ కు ఏళ్లకేళ్లుగా ఉన్న స్నేహ సంబంధాల దృష్ట్యా పెట్టుబడిదారులు తెలంగాణను తమ స్వస్థలంగానే భావిస్తారని ముఖ్యమంత్రి మాటిచ్చారు. తెలంగాణ, హైదరాబాద్‌ను అభివృద్ధి చేసేందుకు ముఖమంత్రి రేవంత్ రెడ్డి ఎంచుకున్న దార్శనికతకు మారుబేని నెక్స్ట్ జనరేషన్ బిజినెస్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ దైసకాకురా అభినందించారు. తెలంగాణలో పెట్టు-బడులకు ఆసక్తి ప్రదర్శించారు. అక్కడున్న అవకాశాలను వినియోగించుకునేందుకు ముందువరుసలో ఉంటామని అన్నారు. మారుబేని కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 65 దేశాలలో 410 కి పైగా గ్రూప్ కంపెనీల ద్వారా వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఆహారం, వ్యవసాయ ఉత్పత్తులు, లోహాలు, గనులు, ఇంధనం, విద్యుత్తు, కెమికల్స్, మౌలిక సదుపాయాలు, ఫైనాన్స్ లీజింగ్, రియల్ ఎస్టేట్, ఏరోస్పేస్, మొబిలిటీ రంగాలలో ఈ కంపెనీ అగ్రగామిగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 50,000 మందికి పైగా ఉద్యోగులను నియమించింది.

# రాష్ట్రంలో అభివృద్ధికి ఊతమివ్వండి

మొదటిపేజీ తరువాయి

సంబంధాలున్నాయని జైకా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ షోహెయ్ హరా అన్నారు. మెట్రో రైలు విస్తరణతో పాటు-, అర్హతలున్న ఇతర అభివృద్ధి ప్రాజెక్టులకు జైకా నుంచి ఆర్థిక సాయం పొందేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ముఖ్య కార్యదర్శి వి. శేషాద్రి, మెట్రో రైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, తెలంగాణకు చెందిన ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

## రెండోరోజూ వక్ఫ్ చట్టంపై

# కొనసాగిన విచారణ

కోరారు. అలాగే తన వాదనలతో పాటు- డాక్యుమెంట్లను సమర్పించడానికి సైతం అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. ఆ వెంటనే సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ స్పందిస్తూ.. మేము పరిస్థితి మారిపోవాలని కోరుకోవడం లేదన్నారు. ఐదేళ్ల వరకు ప్రొవిజన్స్ ఉన్నాయని తమకు తెలుసునని స్పష్టం చేశారు... వాటిని తాము స్టే చేయడం లేదని స్పష్టం చేశారు. చీఫ్ జస్టిస్ వ్యాఖ్యలపై ఎస్ జీ తుషార్ మెహతా స్పందిస్తూ.. దయ చేసి తమ వాదనను వినాలని కోరారు. ఒక వారం రోజుల్లో ఎలాంటి మార్పు ఉండదని పేర్కొన్నారు. అలాగే తాము ఎలాంటి నియామకాలు చేయమని ధర్మాసనానికి విన్నవించారు. ఇంతలో చీఫ్ జస్టిస్ జోక్యం చేసుకొని .. తదుపరి విచారణ వరకు ఎలాంటి మార్పులు వద్దన్నారు. దీంతో ఎస్ జీ తుషార్ మెహతా స్పందిస్తూ.. ఏ రాష్ట్రం అయినా.. నియామకాలు చేస్తే.. అవి చట్టబద్ధమైనవిగా పరిగణించకూడదన్నారు. తాను ఈ ప్రకటన చేస్తున్నట్లు- ఆయన స్పష్టం చేశారు. దీంతో కౌంటర్ దాఖలు చేయడానికి సుప్రీంకోర్టు ధర్మాసనం వారం రోజులు సమయం ఇచ్చింది. అలానే తదుపరి విచారణ తేదీ వరకు ఎలాంటి నియామకాలు జరగకూడదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇక తదుపరి విచారణ తేదీ వరకు.. యూజర్ వై వక్ఫ్‌గా పర్కొన్నవాటితో పాటు నోటిఫికేన్ ద్వారా రిజిస్టర్ చేయబడినవి.. డీ నోటిఫై చేయకూడదంటూ సుప్రీం కోర్టు ఆదేశించింది. మరోవైపు.. అంత వరకు వక్ఫ్ ఆస్తుల్లో ఎటు-వంటి మార్పులు చేయవద్దని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. వర్క్ బోర్డులో ఎటు-వంటి నూతన నియామకాలు చేయొద్దని సూచించింది. ఇక వక్ఫ్ సవరణ చట్టంపై స్టే ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. పిటిషనర్లు లేవనెత్తిన అంశాలపై వారం రోజుల్లో వివరణాత్మక సమాధానం ఇవ్వాలని కేంద్రానికి సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

# యువ కార్మికుల సదస్సును జయప్రదం చేయండి



గోదావరిఖని టౌన్ (ఆకాంక్ష న్యూస్) : సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం, కార్మికుల సంక్షేమం కోసం వారి హక్కుల సాధన కోసం, ఉద్యోగ భద్రత కోసం, కొత్త గనులు రావడం కోసం ఈ నెల 20 న గోదావరిఖని లో యువ కార్మికుల సదస్సు ను ఏర్పాటు చేయడం జరిగిందని, అట్టి సదస్సు ను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి,ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు పేర్కొన్నారు. గురువారం సింగరేణి ఆర్జీ-1 ఏరియాలోని సివిల్ డిపార్ట్మెంట్ లో వారు కార్మికులను కలిసారు. అనంతరం వారు మాట్లాడుతూ... సింగరేణిలో బొగ్గు నిలువలు ఐదు సంవత్సరాల వరకు ఉన్నాయని, కొత్త గనులు వస్తనే సింగరేణికి మనుగడ కొనసాగుతుందని లేకుంటే యువ కార్మికులకు ఉద్యోగ భద్రత కొరవడుతుందని వారు అన్నారు. ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్, ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి. యూసఫ్, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ శంకర్ నారాయణ లు పాల్గొని సింగరేణి భవిష్యత్తు, దశదిశ , యువ కార్మికుల భవిష్యత్తు గురించి వివరించనున్నట్లు వారు స్పష్టం చేశారు. ఈ సదస్సులో యువ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఏఐటియుసి డిపార్ట్మెంట్ కార్యదర్శి దాసరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బ్రాంచి ఆఫీస్ బేరర్ ఆకునూరి శంకరయ్య,ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్, ఏఐటియుసి డిపార్ట్మెంట్ సలహా దారులు బిట్టి వెంకటేశ్వర్లు, నాయకులు బి.ఆర్.కె.రెడ్డి, జెరిపోతుల దేవయ్య, బొల్లి శ్రీనివాస్, తోట చెంద్రయ్య,సునిల్, రామకృష్ణ, శంకరయ్య, లక్ష్మయ్య, మేకల లింగయ్య, వీరేశం, సతీష్, హరికాంత్, రవిందర్, బిక్షపతి, ప్రేమలత, సాగర్ , పాల్గొన్నారు.

# అబద్ధపు హామీలతో రెండు రాష్ట్రాలకే పరిమితమైన కాంగ్రెస్ పార్టీ...

**- ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల్లో ఓట్లు అడగాలి**

**- రామగుండం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



గోదావరిఖని టౌన్ (ఆకాంక్ష న్యూస్) : అబద్ధపు హామీలను ప్రజలకు ఇవ్వడం వల్ల కాంగ్రెస్ పార్టీ కేవలం రెండు రాష్ట్రాలకే పరిమితమైందని బీఆర్ఎస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆరోపించారు. ఈ సందర్భంగా గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో అధికారం కోసం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడం చేతకాని కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థలు వస్తున్న నేపథ్యంలో జై బాపు, జై బీమ్, జై సమ్మిదాన్ అంటూ రాజ్యాంగ పరిరక్షణ అంటూ ప్రజలను మోసం చేయడానికి బయలు దేరారని ఎద్దేవా చేశారు. 60 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీయే ఈ దేశాన్ని పాలించినప్పుడు ఎంత వరకు రాజ్యాంగాన్ని అమలు చేశారని ప్రశ్నించారు. అబద్ధపు పాలన కారణంగానే కాంగ్రెస్ పార్టీ దేశంలో రెండు రాష్ట్రాలకే పరిమితం అయ్యిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను చేస్తున్న మోసాన్ని నిలదీస్తూ బీఆర్ఎస్, పార్టీ కూడా త్వరలో ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రచారం చేయనుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలలో ముఖ్యమైన రూ. 4 వేల ఫింఛన్, మహిళలకు నెలకు 2500 రూపాయలు, డిగ్రీ చదివిన విద్యార్థినులకు స్కూటీలు, కల్యాణలక్ష్మి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్, పార్టీ నాయకులు నీరటి శ్రీనివాస్,అచ్చే వేణు,అంజలి, ముద్దసాని సంధ్యారెడ్డి, చల్లా రవీందర్ రెడ్డి, తిమోతి,మేడి సధయ్య,దాసరి బాలరాజు,ఓరుగంటి శంకర్, శ్రావణ్, శేషగిరి, దొమ్మటి వాసు, పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో 20 మంది ప్రయాణికులకు గాయాలు



పెద్దపల్లి ప్రతినిధి (ఆకాంక్ష న్యూస్) : రోడ్డు మరమ్మతులు జరుగుతుండడంతో ఎదురెదురుగా వస్తున్న రెండు వాహనాలు ఢీ కోవడంతో పెద్దపల్లి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 20 మందికిపైగా ప్రయాణికులు గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే... అప్పన్నపేట అదుగులపల్లి రాజీవ్ రహదారి వద్ద ఎదురెదురుగా బస్సు లారీ ఢీకొన్నాయి. ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 20 మంది ప్రయాణికులకు గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం 108 ద్వారా వెంటనే వారిని పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# ప్రధాని మోదీ అమరావతి పర్యటన ఖరారు..

రాష్ట్ర ప్రభుత్వం సచివాలయం వెనుక బహిరంగసభ వేదికను ఏర్పాటు చేయనున్నారు. ఈ వేదిక నుంచే పనుల పునఃప్రారంభోత్సవ కార్యక్రమాన్ని మోదీ నిర్వహించనున్నారు. భద్రతా ఏర్పాట్లను ఎస్పీజీ బృందం పర్యవేక్షిస్తోంది. ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రుల కమిటీని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ కార్యక్రమానికి ఉమ్మడి కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి, ప్రకాశం జిల్లాల ప్రజలు హాజరయ్యేలా కార్యాచరణ రూపొందించారు. ఈ కార్యక్రమానికి 5 లక్షల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నారు.

# వక్ఫ్ చట్టానికి బ్రేకులు

చీఫ్ జస్టిస్ సంజయ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ కేవీ విశ్వనాథన్ బెంచ్ బిల్లు అమలుపై స్టేటస్ కో విధించింది. కొన్ని విషయాలపై వివరణ నేడు ఇవ్వవలసిందిగా కేంద్రాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది.. అయితే తమకు వివరణ ఇచ్చేందుకు వారం రోజులు గడువు కావాలని అటార్నిజనరల్ కోరారు.. ఈ వారం రోజులలో బిల్లు అమలు చేయకపోవడం వల్ల ఎటువంటి నష్టం వాటిల్లదని ఆయన పేర్కొన్నారు.. కొత్త చట్ట ప్రకారం వక్ఫ్ బోర్డులో కొత్త సభ్యులను నియమించబోమని ఆయన సుప్రీంకు విన్నవించారు. దీనిపై న్యాయమూర్తులు మాట్లాడుతూ, తామ తదుపరి ఆదేశాలిచ్చేంత వరకు ఒక్క వక్ఫ్ ఆస్తుల విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకోద్దని కోరింది.. ప్రస్తుతం కొనసాగుతున్న వక్ఫ్ బోర్డు కమిటీలనే యదాతథంగా కొనసాగించాలని స్పష్టం చేసింది.. కొత్త చట్టం పేరుతో ఒక్క వక్ఫ్ ఆస్తిని సైతం ప్రభుత్వాలు స్వాధీనం చేసుకోకూడదని న్యాయమూర్తులు ఆదేశించారు.. కొత్త చట్టంపై ఇప్పటికే 73 పిటిషన్ లు దాఖలయ్యాయని , వాటన్నింటి క్రమ పద్ధతిలోనే విచారిస్తామని తెలిపారు.. ప్రస్తుతం వక్ఫ్ చట్టంపై యదాస్థితిని కొనసాగించాలని,అంతకు మించి ముందుకువెళ్లవద్దని సుప్రీం కోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను మే 5వ తేది వరకు వాయిదా వేసింది..

# ప్రభుత్వాన్ని కూల్చాల్సిన ఖర్మ మాకు లేదు

మొదటిపేజీ తరువాయి

వ్యాపారవేత్తలు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, బిల్డర్లు తెలంగాణలోని సర్కార్ పట్ల అసంతృప్తిగా ఉన్నారని.. ప్రభుత్వాన్ని కూల్చాలంటూ తమకు సలహాలు ఇస్తున్నారని కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే..దీనిపై కాంగ్రెస్ నేతలు గట్టిగానే కౌంటర్ ఇవ్వడంతో మళ్లీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట మార్చి తమకు ప్రభుత్వాన్ని కూల్చాలనే ఆలోచన లేదని అన్నారు. ఈ క్రమంలో గురువారం తెలంగాణ భవన్ లో జరిగిన మీడియా సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ.. అధికార మదంతో విర్రవీగితే ప్రజాస్వామ్యం లో వారికి తావు లేదని అన్నారు. నిన్న సుప్రీంకోర్టులో వాదోపవా దాలు విన్న సగటు పౌరుడికి న్యాయస్థానాల పట్ల మరింత గౌరవం పెరిగింది' అంటూ వ్యాఖ్యానించారు. సుప్రీంకోర్టు అధికారులను జైలుకు పంపినా తప్పు కాదు' అన్న వ్యాఖ్యలపై కేటీఆర్ స్పందిస్తూ, ఇది ప్రభుత్వానికి పెద్ద నింద అని పేర్కొన్నారు. అలాగే ఆత్మాభిమాన మున్న ఏ సీఎం అయినా ఇలాంటి పరిణామాల అనంతరం రాజీనామా చేస్తారు. కానీ, రేవంత్ రెడ్డికి ఆత్మాభిమానమే లేదు అంటూ విమర్శించారు. ఈ వివాదంలో పర్యావరణ ప్రేమికుల విజయం సాధించారని కేటీ-ఆర్ అన్నారు. ఈ భూముల యాజమాన్యంపై స్పష్టత వచ్చే వరకూ కట్టడాలు నిర్మించకూడదు, లీజుకు ఇవ్వకూడదు అని సెంట్రల్ కమిటీ- చెప్పింది. ఇది మేము గత వారం చెప్పిన మాటలే అని పేర్కొన్నారు. ఇది ఉద్దేశ్యపూర్వక విధ్వంస మని, స్వతంత్ర విచారణ సంస్థల ద్వారా దీనిపై విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. సీబీఐ, సీబీసీ లేదా సుప్రీంకోర్టు జడ్జీలతో విచారణ చేయించాలి. లేకుంటే మోడీ కూడా దీనిలో భాగం అనే అనుమానం ప్రజల్లో ఉత్పత్తి అవుతుంది అని హెచ్చరించారు. రోహిత్ వేముల ఘటన సమయంలో రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చారని గుర్తు చేసిన కేటీ-ఆర్, ఇప్పుడు మాత్రం రాహుల్ గాంధీ మౌనంగా ఎందుకు ఉన్నారని ప్రశ్నించారు. 'ఎప్పుడు పిలిచినా వస్తానన్నవాడు ఇప్పుడు మొహం చాటేస్తున్నాడు అని విమర్శించారు. గత ఏప్రిల్‌లో ప్రధాని మోడీ తెలంగాణలో ఆర్ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారన్నారు. ఏడాది తర్వాత అదే మోడీ పర్యావరణం పాడవుతోంది అంటున్నారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై స్పందించాలి. సెంట్రల్ కమిటీ చెరువుల గురించి స్పష్టంగా మాట్లాడింది. చెరువుల్ని తాకట్టు- పెడతారా అని ప్రశ్నించింది. బీజేపీకి చెందిన కూడా దీనిపై ఉద్యమం చేసిందని అన్నారు. సుప్రీంకోర్టు ఇప్పటికే హెచ్చరికలు చేసింది. అయినప్పటికీ అత్యుత్సాహం చూపే అధికారులపై చర్యలు తీసుకోవాలని చూస్తున్నాం. అవసరమైతే మళ్లీ సుప్రీంకోర్టు వెళతాం అని ఆయన తెలిపారు. ఫార్ములా - ఈ కేసులో నేనే విధానపరమైన నిర్ణయం తీసుకున్నాను. అధికారులపై తప్పు తీయలేదని స్పష్టం చేశారు.



# అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మంథని రూరల్, (ఆకాంక్ష న్యూస్) : అగ్ని ప్రమాదపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంథని అగ్నిమాపక అధికారి శివశంకర వరప్రసాద్ పేర్కొన్నారు. అగ్ని మాపక వారోత్సవాలా సందర్భంగా గురువారం మంథని పట్టణంలోని మాత శిశు ఆసుపత్రి, సామాజిక వైద్యశాల, రేనే ఆసుపత్రి లో సిబ్బందికి, పేషెంట్లకు అగ్ని ప్రమాదాలు జరిగినపుడు నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహనా కల్పించారు. ఇందులో భాగంగా ఆసుపత్రిలలో అగ్ని మాపక నివారణ కరపత్రాలు పంపిణీ చేశారు. మంటలు ఎగిసిపాడుతున్న సమయంలో ఏలా అదుపుచేయాలో ప్రమాదల బారిన పడకుండా తమను తాము ఏలా రక్షించు కోవాలి అనే అంశాలపై పలు సూచనలు చేసారు. ప్రమాదాలు జరిగిన వెంటనే అగ్ని మాపక కార్యాలయానికి 87126 99204 కి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మన్ దేవేందర్, ఫైర్ మన్ నరేందర్, ప్రశాంత్, డ్రైవర్ ఆపరేటర్ రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈడీని అడ్డం పెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తున్న కేంద్ర సర్కార్

## -మోడీ ప్రభుత్వంపై మంత్రి శ్రీధర్ బాబు ఫైర్




హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) :మోడీ ప్రభుత్వంపై మంత్రి శ్రీధర్ బాబు ఫైర్ అయ్యారు. ఈడీని అడ్డం పెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కాలన కేంద్ర సర్కార్ ప్రయత్నిస్తుందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఈడీ వేసిన చార్జ్‌షీట్ కు నిరసనగా గురువారం హైదరాబాద్ లోని ఈడీ కార్యాలయం ముందు కాంగ్రెస్ ధర్నా నిర్వహించింది. ఇందులో పార్టీ నాయకులతో కలిసి మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేషనల్ హెరాల్డ్ కేసులో మనీలాండరింగ్ జరిగినట్లు ఆరోపిస్తున్నారని.. విదేశీ లావాదేవీలు జరగనప్పుడు మనీలాండరింగ్ ప్రసక్తే లేదని అన్నారు. బిజెపి నిరంకుశ ప్రభుత్వ తీరును ఖండిస్తున్నామని తెలిపారు. సంస్థకు రూ.90 కోట్లకు పైగా అప్పులున్నా.. ప్రజా గొంతుకగా ఉండాలని పత్రికను నడిపారని తెలిపారు. కాంగ్రెస్ నాయకత్వానికి ఈడీ ద్వారా సమన్లు పంపుతున్నారని.. రాహుల్‌గాంధీని ఇబ్బందిపెట్టే ప్రయత్నం చేస్తున్నారని.. బిజెపి ప్రభుత్వం కక్ష పూరిత రాజకీయాలకు పాల్పడుతోందని ధ్వజమెత్తారు.

# యంగ్ గ్లోబల్ లీడర్‌గా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఎన్నిక



అమరావతి (ఆకాంక్ష న్యూస్) :యంగ్ గ్లోబల్ లీడర్‌గా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఎన్నికయ్యారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం గ్లోబల్ యంగ్ లీడర్ జాబితాలో కేంద్రమంత్రి రామ్మోహన్ చోటు దక్కించుకున్నారు. ప్రపంచవ్యాప్తంగా తమ రంగాలలో ఉత్తమ నాయకత్వం కనబరిచిన యువ నాయకులకు గుర్తింపుగా వరల్డ్ ఎకనామిక్ ఫోరం జాబితా ప్రకటించింది. భారతదేశం నుంచి ఏడుగురిని ఎంపిక చేసింది. కాగా, యంగ్ గ్లోబల్ లీడర్‌గా ఎంపికైన రామ్మోహన్‌కు ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఇది దేశానికి ప్రతిష్ఠాత్మక గుర్తింపు అని, ముఖ్యంగా తెలుగువారికి గర్వకారణమని సిఎం చంద్రబాబు అన్నారు. ప్రజాసేవలో

# మందు బాబులకు షాక్..

## – మళ్లీ పెరగనున్న మద్యం ధరలు..?



హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) : మందుబాబులకు షాకింగ్ న్యూస్.. త్వరలోనే మళ్లీ మద్యం ధరలు పెంచేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటికే బీర్ల ధరలను 15 శాతం పెంచిన ప్రభుత్వం ఇప్పుడు లిక్కర్ ధరలు పెంచాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. చీప్ లిక్కర్ మినహాయించి.. రూ.500 కంటే ఎక్కువ ఉన్న లిక్కర్ బాటిళ్లపై కనీసం 10 శాతం పెంచనున్నట్లు సమాచారం. ప్రతి లిక్కర్ బాటిల్‌పై కనీసం రూ. 50 పెరిగే అవకాశం ఉంది. ఎక్సైజ్ అధికారులతో సమీక్షించిన అనంతరం ధరల పెంపుపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.రెండు, మూడు విధానాల్లో లిక్కర్ ధరలను పెంచి ఆ వివరాలను ప్రభుత్వానికి నివేదించనున్నట్లు తెలుస్తోంది. ఏయే విధానం ద్వారా ఎంత ఆదాయం ప్రభుత్వానికి పెరుగుతుందో కూడా ఆ నివేదికల్లో వెల్లడిస్తారు. అధికారులతో సమీక్షించిన తర్వాత మరింత లోతైన అధ్యయనం చేసి ధరలు పెంపుపై నిర్ణయం తీసుకుంటారని తెలుస్తోంది. ఏడాదికి తక్కువలో తక్కువ అనుకున్నా రూ. 2000 కోట్లు అదనపు రాబడి రాష్ట్ర ప్రభుత్వానికి ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నట్లు తెలుస్తోంది.ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో రాష్ట్ర ప్రభుత్వం బీర్ల ధరలను పెంచిన సంగతి తెలిసిందే. బీర్ల ధరలను 15 శాతం వరకు పెంచుకునేందుకు ఉత్తర్వులు ఇచ్చింది. ఈ ధరల పెరగడంతో ఒక్కో బీరుపై సగటున రూ.20 నుంచి రూ.30 వరకు పెరిగింది. ఉత్పత్తిదారుల విజ్ఞప్తులు, పక్క రాష్ట్రాల్లో ధరలను అధ్యయనం చేసిన కమిటీ ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడంతో 15 శాతం ధరలు పెంచుకోవచ్చని చెప్పింది.

# ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌ను జారీ చేసిన ఏపీ ప్రభుత్వం




అమరావతి (ఆకాంక్ష న్యూస్) : చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం గురువారం ఎస్సీ వర్గీకరణ ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. బుధవారం ఈ బిల్లు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోదం పొందింది. దీంతో ఈ రోజు న్యాయ శాఖ ఆర్డినెన్స్ నెం 2 ఆఫ్ 2025 జారీ చేసింది. ఈ మేరకు న్యాయ శాఖ సెక్రటరీ గొట్టపు ప్రతిభాదేవి ఉత్తర్వులు జారీ చేశారు.మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తున్న నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గురువారం సచివాలయంలో ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కె.విజయనంద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎటువంటి ఆటంకాలు లేకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయనంద్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.అలాగే సీఎంవో కార్యాలయంలో..సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ రవిచంద్ర, సిఎం సెక్రటరీ పీఎస్ ప్రద్యుమ్నతోపాటు ముఖ్యమంత్రి అడిషనల్ సెక్రటరీ ఏవీ రాజమౌళితో మంద కృష్ణ మాదిగ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి కావడానికి సహకరించినందుకు వారికి మంద కృష్ణ మాదిగ కృతజ్ఞతలు తెలిపారు.తాజాగా అంటే.. ఏప్రిల్ 16వ తేదీన వెలగపూడిలోని సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలన్నింటికీ విద్య, ఉద్యోగాల్లో సమాన, న్యాయమైన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా.. ఎస్సీ వర్గీకరణ అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రక్రియలో అతి ముఖ్యమైన ముసాయిదా ఆర్డినెన్స్‌కు మంత్రిమండలి ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే.

# తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, జీవో 21న సవరించాలి

## - యూనివర్సిటీల పార్ట్‌టైం అధ్యాపకులు సెక్రటేరియట్‌ను ముట్టడి - సచివాలయం వద్ద ఉద్రిక్తత

హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) : సచివాలయం వద్ద ఉద్రిక్తత నెలకొన్నది. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, జీవో 21న సవరించాలని డిమాండ్ చేస్తూ యూనివర్సిటీల పార్ట్‌టైం అధ్యాపకులు సెక్రటేరియట్‌ను ముట్టడించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. సెక్రటేరియట్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించడంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, పార్ట్‌టైం లెక్చరర్లకు మధ్య వాగ్వాదం, స్వల్ప తోపులాట జరిగింది. అనంతరం వారిని వానుల్లో ఎక్కించి అక్కడి నుంచి తరలించారు. ఈ సందర్భంగా తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, నియామకాల్లో వెయిటేజీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని అన్ని వర్సిటీల్లో 900 మంది పార్ట్‌టైం అధ్యాపకులు ఉన్నారని, జీవో 21 ప్రకారం రెగ్యులర్ అధ్యాపక పోస్టులు భర్తీ చేస్తే తమ ఉద్యోగాలు పోతాయన్నారు. దీంతో తమ కుటుంబాలు రోడ్డుపాలు కావాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. అధ్యాపక నియామకాల్లో పార్ట్‌టైం అధ్యాపకులకు ప్రథమ ప్రాధాన్యం కల్పించాలని కోరారు. జీవో 21కి వ్యతిరేకంగా పార్ట్ టైమ్ అధ్యాపకులు గత కొన్ని రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించిన విషయం తెలిసిందే.

# కూటమి పాలనలో ఎవరినీ హౌస్ అరెస్ట్ చేయలేదు

## - హోం మంత్రి వంగలపూడి అనిత వెల్లడి

అమరావతి (ఆకాంక్ష న్యూస్) : గతంలో వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి ఎక్కడికి వచ్చినా.. ప్రతిపక్ష నేతలను హౌస్ అరెస్టు చేసేవారని ఎపి హోం మంత్రి వంగలపూడి అనిత విమర్శించారు. జగన్ కాలం నాటి అరాచక పరిస్థితులు ఇప్పుడు ఎక్కడా లేవని అన్నారు. ఈ సందర్భంగా తిరుపతిలో ఆమె మాట్లాడుతూ.. కూటమి పాలనలో ఎవరినీ హౌస్ అరెస్ట్ చేయలేదని చెప్పారు. తిరుపతిలో పోలీసులు ఎవరినీ నిర్బంధించలేదని తెలియజేశారు. ఇప్పుడు రాష్ట్రంలో గృహ నిర్భంధాల ఊసేలేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఎవరినీ హౌస్ అరెస్టు చేయలేదని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.



# దస్తావేజు లేఖరుల వ్యవస్థను పునరుద్ధరించాలి

## – నేటి నుండి ఈనెల 19వ తేదీ వరకు దస్తావేజు లేఖరుల బంధు పిలుపు

గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) : దాస్తావేజు లేఖరులుగా ప్రజలకు దస్తావేజులను తయారు చేస్తూ జీవనోపాధి పొందుతున్న వారిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న స్లాట్ విధానం, ఆన్ లైన్ విధానం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా దస్తావేజులేఖర్ల జీవనోపాధి కోల్పోయే అవకాశం ఉందని రామగుండం సబ్ రిజిస్టార్ కు దస్తావేజులేఖర్లు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా పలువురు బాధ్యులు మాట్లాడుతూ... స్లాట్ విధానం ద్వారా రిజిస్ట్రేషన్ చేసినప్పుడు దస్తావేజులేక దస్తావేజు తయారు చేసుకొని రిజిస్ట్రేషన్ చేయు విధానాన్ని కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే అనాదిగా ఉన్నటువంటి దస్తవేజు లేఖరుల వ్యవస్థను పునరుద్ధరించి వారికి లైసెన్సులు మంజూరు చేయాలన్నారు. బాధ్యతాయుతమైన సేవలను పొంది జీవనోపాధికి తోడ్పాటు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేదంటే దస్తావేజులేక వృత్తి మనగడే ప్రశ్నార్థకంగా మారుతుందని జీవనోపాధి కోల్పోతున్న సందర్భంగా నేటి నుండి ఈ నెల 19వ తేదీ వరకు దస్తావేజు లేఖరుల సేవలను నిలిపివేస్తున్నట్లు వారు ప్రకటించారు.




# బిజెపి అధికారం చేపట్టాక కాంగ్రెస్ పై దాడులు పెరిగిపోయాయి

## -సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న మోడీ, అమిత్ షా

## - నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు...

గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) : బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పార్టీపై నిరంతరం దాడులు పెరిగిపోతున్నాయని బిజెపి పార్టీ వైఖరిని నిరసిస్తూ పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో నల్ల బ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతల రాజేష్, రవికుమార్, తిప్పారపు శ్రీనివాసులు మాట్లాడుతూ... నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసులో సోనియా గాంధీ రాహుల్ గాంధీ ల పేర్లను చేర్చడం దారుణమని అన్నారు. బిజెపి తన వైఖరిని మార్చుకోవాలని ఇప్పటికే ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. సామాజిక దృక్పథంతో జవహర్ లాల్ నెహ్రూ స్థాపించిన పత్రిక కొన్ని ఆర్థిక ఇబ్బందులతో మూతపడి చాలా సంవత్సరాల అయిందని బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ, అమిత్ షాలు కాంగ్రెస్ పై కక్ష సాధింపు చర్యలతోనే కేసులను నమోదు చేస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఈ కేసులను ఖండిస్తుందని పేర్కొన్నారు. బిజెపి ఇప్పటికైనా తన పద్ధతిని మార్చుకోకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా నిరసన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాల్వ లింగస్వామి కొలిపాక సుజాత మల్లయ్య. ముస్తఫా. పాతిపెల్లి ఎల్లయ్య. గట్ల రమేష్. పెద్దెల్లి తేజస్విని ప్రకాష్..దీటి బాలరాజు. జాలి రాజమణి. బాలరాజు కుమార్. నాయిని ఓదెలు యాదవ్, బొమ్మక రాజేష్. తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి లాంటి పిచ్చి సన్నాసి తప్ప.. చెరువును ఎవడూ తాకట్టు పెట్టడు

- రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆర్బీఐ కూడా దర్యాప్తు చేయాలి
- అధికార మదంతో విర్రవీగుతూ.. మేమే నియంతలం, రారాజులం అని అనుకుంటున్నారు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఘాటు వాక్యాలు..



హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) :రేవంత్ రెడ్డి చేసిన 10 వేల కుంభకోణం మీద తాము చెప్పిందే నిజమైందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హెచ్‌సీయూ భూములపై రూ.10 వేల కోట్ల కుంభకోణం జరిగిందని వారం రోజుల క్రితమే చెప్పామన్నారు. సుప్రీంకోర్టు సాధికార కమిటీ హెచ్‌సీయూ భూములపై ఆర్థిక పరమైన అవకతవకలు, ఉద్దేశపూర్వకంగా చేసిన అరాచక పర్వంపై స్పెషలైజ్డ్ ఏజెన్సీ ద్వారా స్వతంత్ర దర్యాప్తు బృందాన్ని ఏర్పాటు చేయాలని నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. ఈ రూ.10 వేల కోట్ల కుంభకోణం బయటకు రావాలంటే, రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై ఆర్బీఐ కూడా దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన నేపథ్యంలో హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. 'బుధవారం నాటి సుప్రీంకోర్టు ఆదేశాలు ప్రజాస్వామ్యాన్ని కాపాడేలా ఉన్నాయి. అధికార మదంతో విర్రవీగుతూ.. మేమే నియంతలం, రారాజులం అని అనుకుంటున్న వారికి నిన్నటి సుప్రీం కోర్టు తీర్పు ఒక గుణ పాఠం. సుప్రీంకోర్టు ఆదేశాలతో వేరే ముఖ్యమంత్రి అయితే రాజీనామా చేసేవాడు. కానీ రేవంత్ రెడ్డికి సిగ్గు లేదు కాబట్టి దులుపుకొని పోతున్నడు. హెచ్‌సీయూ భూముల కోసం పోరాడిన విద్యార్థులు, సామాజికవేత్తలకు అభినందనలు. సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి హృదయపూర్వక ధన్యవాదాలు. కంచగచ్చిబౌలి భూమి వర్సిటీ ఆధీనంలో ఉన్నదని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సాధికార కమిటీ చెప్పింది. ఆ భూములపై సుప్రీంకోర్టు చొరవ తీసుకోవాలని సూచించింది.10 వేల కోట్ల కుంభకోణం బయటకు రావాలంటే పూర్తిస్థాయి విచారణ జరగాలి. ప్రధాని మోదీ ఒక్కోచోట ఒక్కోరకంగా మాట్లాడుతారు. రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్స్ నడుస్తున్నదని అన్నారు. కానీ ఇంతవరకు చర్యలు తీసుకోలేదు. సెంట్రల్ వర్సిటీ భూముల్లోకి ప్రభుత్వం బుల్డోజర్లను పంపి విధ్వంసం సృష్టిస్తున్నదని మోదీ చెప్పారు. హెచ్‌సీయూ భూములపై రేవంత్ రెడ్డి చేసిన కుంభకోణంపై మోడీ విచారణకు ఎందుకు ఆదేశించడం లేదు?. సుప్రీంకోర్టు నియమించిన సాధికార కమిటీ హెచ్‌సీయూ భూములపై కుంభకోణం జరిగిందని, విచారణ కమిటీని ఏర్పాటు చేయాలని నిన్న నివేదిక ఇచ్చింది. ఈ కుంభకోణంపై మా పార్టీ తరపున అన్ని ఆధారాలతో సహా లేఖ రాశాం. మోదీకి చిత్తశుద్ధి ఉంటే ఈ కుంభకోణంపై విచారణకు ఆదేశించాలి. లేదంటే మోడీ ప్రభుత్వం మాటల ప్రభుత్వమని మేమే కాదు తెలంగాణ ప్రజలు కూడా అనుకుంటారు. కంచ గచ్చిబౌలి భూములపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి. ప్రభుత్వ ఉత్తర్వులను టీజీఐఐసీ తుంగలో తొక్కిందని సాధికార కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. చెరువలను కూడా తనఖా పెట్టారని నివేదికలో పేర్కొంది. రేవంత్ రెడ్డి లాంటి పిచ్చి సన్నాసి తప్ప చెరువును ఎవడు తాకట్టు పెట్టడు. రేవంత్ ప్రభుత్వాన్ని కాపాడేందుకు బీజేపీ నేతలు ఎందుకు ప్రయత్నిస్తున్నారని' ప్రశ్నించారు.వన్యప్రాణులు చనిపోయాయంటే ఏఐ వీడియోలంటూ కేసులు పెట్టారు. రేవంత్‌రెడ్డికి అనుకూలంగా వ్యవహరిస్తున్న అధికారులు, పోలీసుపై సుప్రీంకోర్టుకు వెళ్తాం. కంచ గచ్చిబౌలి భూములపై కేంద్ర దర్యాప్తు సంస్థలకు ఫిర్యాదు చేస్తాం. ఆర్థిక దోపిడీ, పర్యావరణపై దాడి విషయంలో ప్రధాని మోదీ స్పందించాలి. చిత్తశుద్ధి ఉంటే రేవంత్ రెడ్డి బయటకు వచ్చి మాట్లాడాలి.దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలపై 'రేవంత్ రెడ్డి ఐదేండ్లు అధికారంలో ఉండాలి. ఈ దిక్కుమాలిన ప్రభుత్వాన్ని కూలగొట్టే కర్మ మాకు లేదు. ప్రజలకు కోపం వస్తే బంగ్లాదేశ్‌లో లాగా వాళ్లే రోడ్డెక్కి ప్రభుత్వాన్ని తొక్కుతారు. పెద్ద పెద్ద నియంతలే కొట్టుకుపోయారు.. రేవంత్ రెడ్డి ఎంత?. ప్రభాకర్ రెడ్డి చెప్పింది అక్షర సత్యం. మా దగ్గర కూడా ప్రజలు వచ్చి ప్రభుత్వాన్ని కూల్చేయాలని చెప్తున్నారు. కానీ ఈ ఐదేండ్లు రేవంత్ రెడ్డే అధికారంలో ఉండాలి. అప్పుడే ఇంకో 20 ఏండ్లు కాంగ్రెస్ పార్టీకి ఓటేయ్యాలంటే భయపడతారు. ఫార్ములా-ఈ కేసులో మంత్రిగా విధానపరమైన నిర్ణయాలు తీసుకున్నప్పుడు తాను ఎప్పుడూ అధికారులను బలిపశువులను చేయలేదు. రాజకీయం అంటే అట్ల చేయాలి.. అంతే కానీ మంచి జరిగితే నాది చెడు జరిగితే అధికారుల మీద నెట్టే కుసంస్కారం మా పార్టీకి లేదు' అని కేటీఆర్ అన్నారు.

# కటింగులు లేకుండా ధాన్యం కొనుగోల్లు..

- త్వరలోనే కాలువల పూడుకతీత పనులు..
- రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..
- రైతులందరూ ప్రభుత్వ నిబంధనలను పాటించాలి..
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు...





పెద్దపల్లి ప్రతినిధి (ఆకాంక్ష న్యూస్) : ఎటువంటి కటింగులు లేకుండా రైతులు ధాన్యం కొనుగోలు చేస్తామని, అలాగే త్వరలోనే కాలువ పూడికతీత పనులను ప్రారంభిస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల సింగిల్ విండో ఆధ్వర్యంలో గురువారం దేవునిపల్లె, కొదురుపాక, నారాయణపూర్, చిన్నకల్వల గ్రామాల్లో దాన్యం కొనుగోలు సెంటర్లను స్థానిక నాయకులతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. కటింగ్ లు లేకుండా వడ్లు కొనుగోలు చేయడంలో పెద్దపల్లి నియోజకవర్గం రాష్ట్రంలోనే గుర్తింపు పొందిందని అన్నారు.

ప్రస్తుత పంట కాలానికి సాగునీటి సమస్య లేకుండా చూస్తామని చెప్పారు. ఈసారి కాలువ చివరి భూములకు సైతం నీళ్లు అందించినట్టు తెలిపారు. అలాగే ప్రణాళికాబద్ధంగా ఎస్సారెస్పీ నీటిని వినియోగించడం వల్లే ఇది సాధ్యపడిందని అన్నారు. రైతులు కూడా పూర్తిగా సహకరించారని తెలిపారు. రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ ఈసారి కూడా సన్న వడ్లకు రూ. 500ల చొప్పున బోనస్ అందించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు గౌరవం పెరిగిందని, సీడ్ వడ్లకు, పంటలకు కూడా డిమాండ్ పెరిగిందన్నారు. రైతులు కచ్చితంగా వడ్ల కొనుగోలు కేంద్రాలలో పొందుపరిచిన ప్రభుత్వ నిబంధనలను పాటించి రైతులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చిన్నకల్వల సింగల్ విండో సొసైటీ పరిధిలోని 9 గ్రామాల లోని 920 మంది రైతులకు కాంగ్రెస్ సర్కార్ అదనంగా అందిస్తున్న బోనస్ ద్వారా (2,58,54,000/-) 2 కోట్ల 58 లక్షల 54 వేల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో అధ్యక్షుడు దేవరనేని మోహన్ రావు, చిలుక సతీష్, సీఈవో వి. రమేష్, మాజీ మార్కెట్ చైర్మన్ సాయిరి మహేందర్, మాజీ ఎంపీటీసీ పన్నాల రాములు, మాజీ సర్పంచ్ సాగర్ రావు, మాజీ ఎంపిటిసి రమేష్, కాంగ్రెస్ నాయకులు, మాధవ రావు, కొండల్ రావు, సాగర్ రావు, మేకల పోచాలు,రాజా గౌడ్,అభినయ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్,శ్యామ్ సుందర్ రెడ్డి, తిరుపతి గౌడ్, అజయ్, లింగయ్య, ఎల్లయ్య,సింగిల్ విండో సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.



# రన్ ఫర్ జీసస్ ను విజయవంతం చేయండి

మంథని (ఆకాంక్ష న్యూస్) : ఈ నెల 19న రన్ ఫర్ జీసస్ కార్యక్రమంలో పాస్టర్లు , క్రైస్తవ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంసిపిఎఫ్ అధ్యక్షుడు ఐతు డేవిడ్ పిలుపునిచ్చారు. రన్ ఫర్ జీసస్ కార్యక్రమం మంథని బ్రిడ్జి నుండి ప్రారంభమై అంబేద్కర్ చౌక్ మీదుగా బస్ డిపో వరకు నిర్వహించబడుతుందని డేవిడ్ ఒక ప్రకటనలో తెలిపారు.



# గోశాల వద్దకు వైసిపి నేతలను అనుమతించే దైర్యం టిడిపికి ఉందా?

- సవాల్ చేసిన వాళ్లే అడ్డుకోవడం ఎంత వరకు సమంజసం...
- కూటమి ప్రభుత్వంలో తిరుమల ప్రతిష్ట రోజు రోజుకు దెబ్బతింటోంది... మాజీ మంత్రి రోజా

తిరుపతి (ఆకాంక్ష న్యూస్) : టిడిపి నేతల సవాల్‌కు వైసిపి నేత, టిటిడి మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి సిద్ధమయ్యారని మాజీ మంత్రి రోజా తెలిపారు. గోవుల మృతిపై వివరించేందుకు భూమన కరుణాకర్ రెడ్డి టిటిడి గోశాలకు వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రోజా మీడియాతో మాట్లాడారు. గోశాల వద్దకు వైసిపి నేతలను అనుమతించే దైర్యం టిడిపికి ఉందా? అని ప్రశ్నించారు. సవాల్ చేసిన వాళ్లే అడ్డుకోవడం ఎంత వరకు సమంజసం అని చురకలంటించారు. కూటమి ప్రభుత్వంలో తిరుమల ప్రతిష్ట రోజు రోజుకు దెబ్బతింటోందని దుయ్యబట్టారు. సనాతన ధర్మం అంటే ఇదేనా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అని రోజా నిలదీశారు. గోవుల మృతిపై కమిటీ వేసి%ా% తప్పు చేసిన వాళ్లను శిక్షించాలని డిమాండ్ చేశారు.పోలీసులను టిడిపి కార్యకర్తలాగా వాడుకొని తప్పుడు కేసులు పెడుతాం, జైల్లో పెడుతాం అంటే ఊరుకోమని హెచ్చరించారు. వైకుంఠ ఏకాదశి క్యూలైన్ లో తొక్కిసలాట జరగడంతో భక్తులు చనిపోయారని, ఈ ఘటనలో నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకున్నారా? సిఎం చంద్రబాబు నాయుడును ప్రశ్నించారు. తప్పు చేసిన వాళ్లని శిక్షించాలని కానీ ప్రశ్నించిన వారిని శిక్షిస్తే ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తరువాత రూల్స్ వ్యతిరేకంగా పని చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. టిటిడి గోశాలలో గోవుల మృతిపై భూమన కరుణాకర్ రెడ్డికి టిడిపి నేతలు ఛాలెంజ్ విసిరారు. ఛాలెంజ్ స్వీకరించి టిటిడి గోశాలకి వెళ్లేందుకు భూమన సిద్ధం కావడంతో పోలీసుఉ అడ్డుకున్న విషయం తెలిసిందే.



# జూన్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి అమలు: మంత్రి పొంగులేటి

నారాయణ పేట (ఆకాంక్ష న్యూస్) : భూభారతి చట్టం దేశానికి ఆదర్శం కాబోతుందని, జూన్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి అమలు కాబోతుందని పొంగులేటి స్పష్టం చేశారు.ఆర్థిక ఇబ్బందులున్నా హామీలు అమలు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూభారతిని ప్రతిపక్ష ఎమ్మెల్యేలు పరోక్షంగా అభినందిస్తున్నారని అన్నారు. నారాయణ పేట ఖాజీపూర్ లో రెవెన్యూ సదస్సులో పొంగులేటి పాల్గొన్నారు. ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 2020 లో తెచ్చిన చట్టంతో రైతులు ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. భూభారతి చట్టంతో రైతుల సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు.



# ఫాస్ట్‌ట్యాగ్ యుగానికి వీడ్కోలు..

## మే 1 నుంచి మారనున్న కొత్త విధానం

హైదరాబాద్ (ఆకాంక్ష న్యూస్) :దేశంలో ప్రస్తుతం అమల్లో ఉన్న ఫాస్ట్‌ట్యాగ్ వ్యవస్థ ఇకపై బంద్ కానుంది. జిపిఎస్ ఆధారిత టోల్ వసూళ్ల విధానం (GNSS) ప్రవేశపెట్టడం ద్వారా దేశంలో రోడ్డు ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారనుంది. దీంతోపాటు టోల్ ప్లాజాల వద్ద రద్దీ సమస్యలు కూడా ఉండవు.దేశంలో జాతీయ రహదారులపై టోల్ ఫీజుల వసూళ్ల విధానంలో కీలక మార్పు రానుంది. ఈ క్రమంలో ప్రస్తుతం ఉపయోగిస్తున్న ఫాస్టాగ్ వ్యవస్థ స్థానంలో, GPS ఆధారిత టోల్ వసూళ్ల విధానం (GNSS) ప్రవేశపెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ మార్పు వాహనదారులకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందించనుంది. GNSS అంటే గ్లోబల్ నావిగేషన్ శాటిలైట్ సిస్టమ్. ఇది ఉపగ్రహాల ద్వారా వాహనాల స్థానాన్ని ట్రాక్ చేసి, ప్రయాణించిన దూరం ఆధారంగా టోల్ ఫీజును లెక్కించేందుకు ఉపయోగించే టెక్నాలజీ. ఈ విధానం ద్వారా టోల్ ప్లాజా వద్ద వాహనాలు ఆగాల్సిన అవసరం లేకుండా, ఆటోమేటిక్‌గా టోల్ వసూళ్లు జరుగుతాయి.

# భరోసా ఆధ్వర్యంలో పుట్టినరోజు కానుకగా గొడుగు బహుకరణ



గోదావరిఖని (ఆకాంక్ష న్యూస్) : గోదావరిఖని విట్టల్ నగర్ పార్కు సమీపంలో ఉండే నిరుపేద రజకునికి నల్లి ప్రసాద్ కుమార్ జన్మదిన%శీ% సందర్భంగా భరోసా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు నసీమా ఆధ్వర్యంలో గురువారం గొడుగును బహుకరించారు. ఎటువంటి నీడ లేనటువంటి రజకునికి ఈ గొడుగును ఇవ్వడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల ఇబ్బందిగా ఉందని, గొడుగు వల్ల మరి కొంతసేపు తాను పనిచేసుకుంటానని రజకుడు భావోద్వేగానికి గురయ్యాడు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త బొల్లం మధుబాబు, పైడిపల్లి దీపక్ కుమార్, ఎండి హాకీమ్, 12వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కుంట సది పాల్గొన్నారు.

# టైప్-5 డయాబెటిస్....!

## - కొత్త రకం మధుమేహాన్నిఅధికారికంగా గుర్తించిన ఐడీఎఫ్

## - పోషకాహార లోపంతో బాధపడే టీనేజర్లు, యువతకు ముప్పు

ఆకాంక్ష డెస్క్ : టైప్ 5 డయాబెటిస్.. కొత్త రకం మధుమేహం ఇది. సన్నగా, పోషకాహార లోపంతో బాధపడే టీనేజర్లకు, యువతకు ఈ డయాబెటిస్ సోకుతుంది. అనేక దశాబ్దాల తర్వాత దీనిని అధికారికంగా గుర్తించారు. అంతర్జాతీయ మధుమేహ సమాఖ్య (ఐడీఎఫ్) బ్యాంకాక్‌లో నిర్వహించిన ప్రపంచ మధుమేహ కాంగ్రెస్‌లో టైప్ 1, టైప్ 2 డయాబెటిస్‌లకు భిన్నమైన, పోషకాహార లోపానికి సంబంధించిన మధుమేహానికి గుర్తింపునిచ్చి, టైప్ 5 డయాబెటిస్‌గా నామకరణం చేశారు. డాక్టర్ మెరిడిత్ హాకిన్స్ పరిశోధనల ఫలితంగా దీనిని ప్రత్యేక క్యాటగిరీగా గుర్తించారు. ప్రపంచవ్యాప్తంగా 2-2.5 కోట్ల మంది టైప్-5 డయాబెటిస్‌తో బాధపడుతున్నట్టు అంచనా. వీరిలో అత్యధికులు ఆసియా, ఆఫ్రికాలోని అభివృద్ధి చెందుతున్న దేశాలకు చెందినవారే.

**ఏమిటీ టైప్-5 డయాబెటిస్?**

టైప్ 5 డయాబెటిస్‌ను పోషకాహార లోపానికి సంబంధించిన మధుమేహం అని పిలుస్తారు. ఇది ముఖ్యంగా బాల్యంలో సన్నగా, సుదీర్ఘ కాలం పోషకాహార లోపంతో జీవించినవారికి సోకుతుంది. టైప్ 2 డయాబెటిస్ ఊబకాయం, ఇన్సులిన్ రెసిస్టెన్స్‌కు సంబంధించినది. కానీ టైప్ 5 డయాబెటిస్ పాంక్రియాస్ దయనీయంగా ఉండటం వల్ల వస్తుంది. అనేక సంవత్సరాలపాటు పోషకాహారం లేకపోవడం వల్ల సోకుతుంది. ఈ వ్యాధి సోకినవారికి తగినంత ఇన్సులిన్‌ను తయారు చేయడం కష్టంగా ఉంటుంది. బ్లడ్ సుగర్ లెవెల్స్‌ను నియంత్రించడానికి ఇన్సులిన్ హార్మోన్ దోహదపడుతుంది. అయితే, టైప్ 2 డయాబెటిస్ రోగుల మాదిరిగా కాకుండా, టైప్ 5 డయాబెటిస్ రోగుల శరీరాలు ఇన్సులిన్‌కు స్పందించే తీరు బాగానే ఉంటుంది. దీనివల్ల టైప్ 1, టైప్ 2 డయాబెటిస్‌లకన్నా టైప్ 5 డయాబెటిస్ భిన్నమైనదిగా గుర్తింపు పొందింది. టైప్ 5 డయాబెటిస్ రోగుల్లో చాలా మందికి



ఇన్సులిన్ ఇంజెక్షన్ల అవసరం ఉండకపోవచ్చు. వీరికి ఓరల్ మెడిసిన్స్‌తోనే చికిత్స చేయవచ్చు. దీనివల్ల అల్పాదాయ పరిస్థితుల్లో చికిత్స అందుబాటులో ఉంటుంది.

**1950లలోనే గుర్తించినా**

పోషకాహార లోపానికి సంబంధించిన మధుమేహాన్ని మొదట 1950లలోనే గుర్తించినప్పటికీ, అంతర్జాతీయ పరిశోధనల్లో దీనికి అంత ప్రాధాన్యం దక్కలేదు. 1985లో ప్రపంచ ఆరోగ్య సంస్థ దీనిని ప్రత్యేక క్యాటగిరీగా వర్గీకరించింది. అయితే కానీ 1999లో ఈ క్యాటగిరీని ఉపసంహరించింది. పోషకాహార లోపం లేదా ప్రొటీన్ కొరత వల్ల మధుమేహం వస్తున్నట్లు తెలిపే ఆధారాలు లేవని చెప్పింది. 2010లో డాక్టర్ హాకిన్స్ గ్లోబల్ డయాబెటిస్ ఇన్‌స్టిట్యూట్‌ను ఏర్పాటుచేసి, దీనిపై పరిశోధనలు జరిపారు. 2022లో ఆమె బృందం జరిపిన అధ్యయనంలో పోషకాహార లోప మధుమేహానికి ఆధారాలు గుర్తించారు.

# రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్వో ఆర్ భూ భారతి చట్టం రూపకల్పన

## - జిల్లా కలెక్టర్ కొయ్ శ్రీ హర్ష



గోదావరిఖని టౌన్ (ఆకాంక్ష న్యూస్) : భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ఎన్టిపిసి, మిలీనియం హాల్లో గురువారం నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , రామగుండం తహసీల్దార్ ఈశ్వర్ తో కలిసి పాల్గొన్నారు. భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ భూసమస్యల పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి చట్టం 2025 అమల్లోకి వచ్చిందని, ముందుగా రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని, ఈ చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు పెద్దపల్లి జిల్లాలో ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 28 వరకు ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం ఏ సమస్యను ఎవరు ఎన్ని రోజులలో పరిష్కరించాలి అది పరిష్కారం కాకుంటే ఎలా అప్పీల్ కు వెళ్లాలని దానిపై స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసిందని, సీసీఎల్ఏ కు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారి కలెక్టర్ కు అధికారాలను అప్పగించిందని అన్నారు. భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్ల పై భూ భారతి చట్టం ప్రకారం ఆప్పీల్ చేసుకునే అవకాశం ఉందని, రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయంపై కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని, గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. అప్పీల్ వ్యవస్థ అందించిన తీర్పు తర్వాత కూడా సంతృప్తి చెందకపోతే సివిల్ కోర్టు వెళ్ళవచ్చని, దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డుల తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ప్రస్తుతం ధరణిలో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూహక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు మన జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని, దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యూటేషన్ కోసం 2500 రూపాయల ఫీజు చెల్లించాలని, దరఖాస్తుతో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తులపై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని లేకుంటే గడువు తర్వాత ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. భూమి హక్కు కలిగిన రైతులందరికీ 300 రూపాయల ఫీజు తో పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని, హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు.వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం తనకా బదిలీ బాగా పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని, స్లాట్ బుకింగ్, స్టాంప్ డ్యూటీ రిజిస్ట్రేషన్ న్యూట్రిషన్ ఫీజు చెల్లింపు అంటే నిర్ణీత తేదీల్లో చట్ట ప్రకారం సొంత దస్తావేజు రాసుకొని సమర్పించాల్సి ఉంటుందని, దస్తావేజుతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన తేదీ నుంచి భూమి పట్టం సమర్పించాలని అన్నారు. వారసత్వం లేదా వీలు నామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణిత గడువులోగా పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించేలా కర పత్రాలను పంపిణీ చేశామని, ప్రజలు వీటిని గమనించాలని ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి .గంగయ్య , రామగుండం తహసిల్దార్ ఈశ్వర్, రైతులు, వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# ఫార్మర్ రిజిస్ట్రీ రైతు గుర్తింపు కార్డుల పై అవగాహన

రామగిరి (ఆకాంక్ష న్యూస్) : రత్నాపూర్ రైతువేదికలో సహాయ వ్యవసాయ సంచాలకులు (టెక్నికల్ ) పెద్దపెల్లి కాంతారావు ఆధ్వర్యంలో ఫార్మర్ రిజిస్ట్రీ రైతు గుర్తింపు కార్డులకు సంబంధించి మంథని డివిజన్ లోని మండల వ్యవసాయ అధికారులకు వ్యవసాయ విస్తరణ అధికారులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మంథని సహాయ వ్యవసాయ సంచాలకులు అంజని వ్యవసాయ అధికారి (టెక్నికల్) పెద్దపెల్లి జ్యోతిర్మాయ్ మాట్లాడుతూ..ఆధార్ తో దేశంలోని ప్రతి పౌరునికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 11 నెంబర్లతో విశిష్ట సంఖ్య యూనిక్ కోడ్ ని కేటాయించాలని కేంద్రం నిర్ణయించిందన్నారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా డిజిటలైజ్ చేయాలని సంకల్పంతో కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టును చేపట్టడం జరుగుతుందని తెలిపారు. భూమి ఉన్న ప్రతి రైతు తనకు ఉన్న భూములకు సంబంధించిన వివరములతో కూడిన సమాచారంతో ఈ ఫార్మర్ రిజిస్ట్రీ నిర్వహించబడుతుందని రెవెన్యూ శాఖ ద్వారా సేకరించిన భూ యజమాన్య వివరములను రైతు యొక్క ఆధార్ సంఖ్యను అనుసంధానం చేయడం ద్వారా ఈ ఫార్మర్ ఐడిని కేటాయించడం జరుగుతుందన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు ఏ రకమైన చట్టబద్ధ యాజమాన్య హక్కును కల్పించదని కేవలం రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ యజమాన్య వివరాలను ప్రామాణికంగా తీసుకొని ఈ రైతులకు ఫార్మర్ ఐడి కేటాయించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనుసంధానం చేయడం జరుగుతుంది. పిఎం కిసాన్ లబ్ధిదారులకు తదుపరి విడత లబ్ధి పొందుటకు ప్రామాణికంగా ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు తప్పనిసరి చేస్తూ కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని రాష్ట్ర ప్రభుత్వ సంబంధించిన పథకాలు అయిన రైతు భరోసా , రుణమాఫీ తదితర రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీకి ఏ రకమైన సంబంధం లేదు అని తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రీ కొరకు రైతులు సంబంధించిన వ్యవసాయ విస్తరణఅధికారి వద్ద దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు శ్రీకాంత్, రామగిరి రామకృష్ణ, కమాన్ పూర్ అనూష ముత్తారం నవ్య, మంథని తో పాటు 14 మంది వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు .

# ట్రాఫిక్ రూల్స్, రోడ్ సేఫ్టీ పై పోలీస్ కళాబృందం చే అవగాహన





పెద్దపల్లి ప్రతినిధి (ఆకాంక్ష న్యూస్) : రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు కమిషనరేట్ పోలీస్ కళాబృందంతో ట్రాఫిక్ రూల్స్ పై పెద్దపల్లి ట్రాఫిక్ పోలీస్ ఆధ్వర్యంలో పెద్దపల్లి బస్టాండ్ వద్ద రోడ్ సేఫ్టీ ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల జరుగు అనర్థాలు, సీటు బెల్టు ధరించకపోవడం, మద్యం సేవించి వాహనాలు నడపడం తదితర అంశాలపై చక్కటి సన్నివేశం, పాటల రూపంలో వివరించారు. ఈ కార్యక్రమానికి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఎస్సై రవికాంత్ లు హాజరై మాట్లాడుతూ... సురక్షిత, ప్రమాద రహిత ప్రయాణం, హెల్మెట్ అవశ్యకతను తెలియజేశారు. బస్‌లలో ప్రయాణం చేసేటపుడు కిటికీల నుంచి చేతులు బయట పెట్టరాదని, లైసెన్సు లేకుండా, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపొద్దన్నారు. సిగ్నల్స్‌ను చూసి రోడ్డు దాటాలని, వాహనం నడిపేటపుడు సెల్‌ఫోన్‌లో మాట్లాడవద్దని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ఉండాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. వాహనదారులు వాహనాలకు సంబంధించిన పత్రాలను, డ్రైవింగ్ లైసెన్స్ ఇతర పత్రాలను కలిగి ఉండాలన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా తమ ప్రాంతాలకు చేరుకోవాలని సూచించారు. కళాబృందం ప్రదర్శించిన సన్నివేశాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



మంథని రూరల్ (ఆకాంక్ష న్యూస్) : రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం మండలంలోని ఎక్లాస్ పూర్, గంగాపురి లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కొత్త శ్రీనివాస్ ప్రారంభించగా ఖానాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘ డైరెక్టర్ రావికంటి సతీష్ కుమార్, శ్రీపాద కాలనీ లో డైరెక్టర్ దాసరి లక్ష్మీ, అంగులూర్ కేంద్రాన్ని డైరెక్టర్ లెక్కల కిషన్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు త్వరితగతిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగిందన్నారు. సన్న, చిన్నకారు రైతులను ఆదుకునేందుకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని, ఇందులో భాగంగానే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, రైతుభరోసా,సన్న వడ్లకు రూ.500బోనస్ అందిస్తుందన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అందరు సమన్వయంతో పనిచేసి ధాన్యాన్ని తూకం వేయించి రైస్ మిల్లులకు తరలిస్తూ వెనువెంటనే ట్యాబ్ లో ధాన్యం వివరాలు నమోదు చేసి రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చూడాలని నిర్వాహకులకు సూచించారు. గత సీజన్ లో మాదిరిగానే ఈ సీజన్ లో కూడా సన్న వడ్లకు బోనస్ చెల్లింపు చేయడం జరుగుతుందన్నారు. అకాల వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలన్నారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో సంఘ ఉపాధ్యక్షుడు బెల్లంకొండ ప్రకాష్ రెడ్డి, ఆకుల రాజ బాబు, కొత్త శ్రీనివాస్, దేవళ్ళ విజయ్ కుమార్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ పెండ్లి రమ సురేష్ రెడ్డి, నాయకులు పేరవేన లింగయ్య, మూల పురుషోత్తం రెడ్డి, అజీంఖాన్, కుడుదుల వెంకన్న,గుండా పాపారావు, ఆకుల శ్రీనివాస్, బూడిది శంకర్, ఊట్ల అనిల్, పెండ్లి ప్రభాకర్ రెడ్డి, బొడ్డు శ్రీనివాస్,ఆర్ల నారాయణ, బూడిద రంజిత్, రాధారపు నితీష్, జంజర్ల శైలేందర్, అర్థం సదానందం, నాంపెల్లి సతీష్, నల్ల రాజశేఖర్, దొరగొర్ల శ్రీనివాస్, సేమంతుల ఓదెలు, బాస అశోక్,పుట్ట శంకరయ్య, పెంటరి రాజు,ఎరుకల రమేష్, నామని సుగుణ, లైసెట్టి రాజు, ఎరుకల ప్రవీణ్, సాదుల శ్రీకాంత్, కొట్టె రమేష్, సహకార శాఖ మానిటరింగ్ అధికారి పి. సురేందర్ రెడ్డి, సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్, సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# క్షతగాత్రులను పరామర్శించిన ఎమ్మెల్యే విజయరమణ రావు





పెద్దపల్లి ప్రతినిధి (ఆకాంక్ష న్యూస్) : పెద్దపల్లి మండలం అప్పన్నపేట వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో గాయపడ్డ 29 మంది క్షతగాత్రులను పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా విషయం తెలుసుకున్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించారు. వారికీ మనోధైర్యాన్ని అందించి ప్రమాద సంఘటన వివరాలను పోలీసులను, ఆర్టీసీ సిబ్బందిని అడిగి తెలుసుకొని అనంతరం క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులకు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రి సుపరిడిండెంట్ శ్రీధర్, ఆర్టీసీ ఆర్ ఎం, పెద్దపల్లి ఎ.సి.పి గజ్జి కృష్ణా, సి.ఐ ప్రవీణ్, ఎస్సీలు, వైద్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు..

రామగిరి (ఆకాంక్ష న్యూస్) : పెద్దపల్లి జిల్లాలోని రామగిరి మండలం బుధవారం పేట రామయ్య పల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఫ్యాక్స్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు వైస్ చైర్మన్ ఎలువక కొమరయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రొడ్డ బాపన్న కలిసి తాజా మాజీ ఎంపీపీ అరెల్లి దేవక్కకొమురయ్య గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతును రాజుగా చూసేందుకు తమ ప్రభుత్వం రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్ లాంటి తదితర పథకాలను అమలు చేసి రైతుల్లో భరోసా నింపుతుందని అన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడా కూడా ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రాల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో క్వింటాళ్ళు 4కిలోల కోత విధించిందని, తమ కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యంలో గింజ కటింగ్ లేకుండా ధాన్యం డబ్బులు చెల్లింపు చేయడం జరిగిందని అన్నారు. రైతులకు ధాన్యం అమ్ముకోవడంలో ఇబ్బంది కలగకుండా ఎక్కడ అవసరమైతే అక్కడ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బుద్ధార్థి బుచ్చయ్య, దేవునూరి రజిత శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ మొగిలి నరేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు బావు రాయమల్లు, కత్తెరసాల, దేవునూరి రాజేష్ శంకేసి మల్లయ్య, రాజయ్య, బావు సది, కాటిపల్లి శంకర్, ఎదునూరి గట్టయ్య, లింగన్నపేట శంకరయ్య, కన్నూరి శ్రావణ్,వివేక్,గట్టయ్య, సంతోష్, కొత్త శీను, కర్ణాకర్ శ్రీను,రాయమల్లు గ్రామస్తులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,రైతులు, హమాలీలు,తదితరులు పాల్గొన్నారు.

# గుర్తింపు సంఘం ప్రతినిధులతో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం




రామగిరి (ఆకాంక్ష న్యూస్) : రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులతో గురువారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావులతో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎం.రామచంద్రారెడ్డి, ఇతర సభ్యులు చర్చించారు. ఇందులో భాగంగా ఓసిపి-2 ఇ.పి.ఆపరేటర్స్ ఉద్యోగులకు విశ్రాంతి గదిని నిర్మించడం, ఓసిపి-2 నందు నూతన మరుగుదొడ్లు, సెప్టిక్ ట్యాంకు నిర్మించడం, ఓసిపి-1, ఓసి పి-2 ఉపరితల గనులలో భారీ యంత్రాల ఎ.సి.లు మరమ్మతు చేయించడం, ఎస్.ఎం.ఎస్. ప్లాంట్ నుండి ఓసిపి-1 లారీ చెక్ పోస్ట్ వరకు గల రోడ్డు వెడల్పు చేయడం, ఓసిపి-1 లోని ఫేస్-2 కార్యాలయాన్ని వాడుకలోకి తీసుకురావడం, అడ్రియాల లాంగ్ వాల్ గని నందు విధులు నిర్వహిస్తూ అండర్ గ్రౌండ్ అన్ ఫిట్ అయినా ఉద్యోగులకు సర్ఫేస్ కి ట్రాన్స్ఫర్ చేయడం, ఉపరితల గనులలో చలువ పందిళ్లు వేయడం, అడ్రియాల లాంగ్ వాల్ గని 3(ఎ) సీమ్ కు వెళ్లే లైట్ వెహికిల్ వాహనాలకు దారిని ఏర్పాటు చేయడం, సెక్యూరిటీ గార్డులు విధులు నిర్వహించే పోస్టులకు షెల్టర్ ఏర్పాటు చేయడం, బెల్ట్ సైడ్ పని స్థలాలలో లైటింగ్ ఏర్పాటు చేయడం, సెంటినరీ కాలనీ ఉద్యోగుల నివాస గృహాలకు రోజూ నీటి సరఫరా చేయడం, రాంనగర్ వైపు రుద్రమదేవి క్రీడా ప్రాంగణంనకు నిర్మించిన ప్రహారీ గోడ వెంబడి డ్రైనేజీ కాలువ నిర్మించడం లాంటి పదకొండు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జి.యం.లు మాట్లాడుతూ... ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా కార్పోరేట్ కార్యాలయ పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు జూపాక రాంచందర్, డి.తిరుపతి రావు, ఎస్.విజయ్ రాఘవ, ఇంచార్జ్ ఎస్వోటుజిఎం బి.వి. సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్.వి.ఫాంటింగ్, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, కాశీ విశ్వేశ్వర రావు, బి.సుదర్శనం, బి.రాజేంద్రకుమార్, కె.వి.రామారావు, ఉదయభాస్కర్, అధికారులు మతీన్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యం

## షుగర్ వ్యాధిలో కొత్త రకం..భయాందోళనలు పుట్టిస్తున్న





షుగర్ వ్యాధి లేదా డయాబెటిస్ పేరు వింటేనే చాలామంది హడలెత్తిపోతారు. మనదేశంలో కోట్ల మందిని వేధిస్తున్న సమస్య ఇది. ప్రపంచవ్యాప్తంగా ఎక్కువమంది షుగర్ వ్యాధిగ్రస్థులు ఉన్నది కూడా మన దేశంలోనే. అందుకే మనదేశాన్ని వరల్డ్ డయాబెటిస్ రాజధాని అని కూడా పిలుస్తుంటారు. అయితే ఇప్పటిదాకా మనకు తెలిసిన డయాబెటిస్ లేదా మధుమేహం రెండు రకాలు మాత్రమే. టైప్ 1 డయాబెటిస్, టైప్ 2 డయాబెటిస్ గురించి మాత్రమే ఇప్పటిదాకా సామాన్య జనానికి తెలిసేది. అయితే టైప్ 5 డయాబెటిస్ ఇప్పుడు కొత్తగా తెరపైకి వచ్చింది. పోషకాహార లోపం ఉన్న టీనేజర్లు, యువకులను ఎక్కువగా బాధిస్తున్న ఓ కొత్త రకం డయాబెటిస్ ను సైంటిస్టులు గుర్తించారు. ఏప్రిల్ 7,2025 నుంచి ఏప్రిల్ 10 వరకు థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్ లో నిర్వహించిన వరల్డ్ డయాబెటిస్ కాంగ్రెస్ 2025 వేదికగా ఇంటర్నేషన్ డయాబెటిస్ ఫెడరేషన్ దీనిని అధికారికంగా టైప్ 5 డయాబెటిస్ గా ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపు 2.5 కోట్ల మందికి టైప్ 5 డయాబెటిస్ బారిన పడ్డారని అంచనా. వీరిలో ఎక్కువగా ఆసియా,ఆఫ్రికా దేశాలకు చెందినవాళ్లే ఉన్నట్లు అంచనా. ఆశ్చర్యకరంగా..చాలామందికి ఇన్సులిన్ కూడా అసరం లేకుండా ఉంది. వాస్తవానికి టైప్ 1 డయాబెటిస్ లో ఇంజెక్షన్లు తప్పనిసరి కానీ దీని పరిస్థితి వేరుగా ఉంది.

ఈ రకమైన డయాబెటిస్ ఆసియా, ఆఫ్రికా దేశాల్లో ఎప్పటినుంచో ఉన్నప్పటికీ సరైన అవగాహన లేక చాలామంది దీన్ని టైప్ 1 లేదా టైప్ 2 డయాబెటిస్ గా పొరబడ్డారు. అయితే ఇప్పుడు డాక్టర్ మెరెడిత్ హాక్సిన్ నేతృత్వంలోని పరిశోధనలు ఈ వ్యాధికి ప్రత్యేక గుర్తింపుని తీసుకొచ్చింది. టైప్ 5 డయాబెటిస్ అంటే ఏమిటి? సాధారణంగా దీనిని పోషకాహార లోపం సంబంధిత డయాబెటిస్ అని కూడా అంటారు. చిన్న వయస్సులో సరైన పోషహాకారం అందని బలహీనంగా ఉండే వ్యక్తు..టైప్ 2 డయాబెటిస్ ఊబకాయం,ఇన్సులిన్ నిరోధకతతో ముడిపడి ఉండగా..టైప్ 5 డయాబెటిస్ మాత్రం పోషకాహారం సరిగ్గా లేకపోవడం వల్ల క్లోమం సరిగ్గా డెవలప్ అవకపోవడం వల్ల వస్తుంది. టైప్ 5 డయాబెటిస్ ఉన్నోళ్లలో ఇన్సులిన్ ఉత్పత్తి తక్కువ ఉంటుంది..అయితే టైప్ 2 డయాబెటిస్ వాళ్లలో ఉండే మాదిరి శరీరం ప్రతిస్పందించకపోవడంలా ఉండదు. అందుకే టైప్ 5 డయాబెటిస్ ఉన్నోళ్లకి ఇన్సులిన్ ఇంజెక్షన్లు అక్కర్లుదు. కేవలం నోటి మెడిసిన్ తోనే దీన్ని కంట్రోల్ చేయవచ్చు.

## మహారాష్ట్ర స్పెషల్ కంద పోహా..





మహారాష్ట్రలో చాలామంది పొద్దున్నే బ్రేక్ ఫాస్ట్ లోకి కంద పోహా తింటుంటారు. దీనిని అటుకుల ఉప్మా అని మన దగ్గర అంటుంటారు. దీనిని బ్రేక్ ఫాస్ట్ గా,డిన్నర్ గా లేదా స్నాక్ గా ఎలా అయినా తినొచ్చు. పిల్లల నుంచి వృద్ధుల వరకు అన్ని వయస్సుల వారికి నచ్చే వంటకం ఇది. ఒక్కసారి టేస్ట్ చేశారంటే మాత్రం మళ్లీ మళ్లీ చేసిపెట్టాలని ఇంట్లోవాళ్లని సతాయించడం గ్యారెంటీ. మహారాష్ట్ర స్పెషల్ కంద పోహాని ఇంట్లో ఎలా తయారుచేసుకోవాలి, దీని తయారీకి ఏమేం పదార్థాలు కావాలో ఇప్పుడు చూద్దాం.

కంద పోహా తయారీకి కావలసిన పదార్థాలు -అటుకులు -బంగాళదుంప -పల్లీలు -ఆయిల్ -నిమ్మరసం -పచ్చిమిర్చి తరుగు -ఉల్లిపాయ తరుగు -కరివేపాకు -కొత్తిమీర తరుగు.

-ఆవాలు -జీలకర్ర -ఇంగువ -పసుపు -ఉప్పు -చక్కెర.

కంద పోహా తయారీ విధానం -ముందుగా 2 కప్పుల అటుకులని జల్లెడలో వేసి బాగా జల్లించుకోవాలి. -తర్వాత అటుకులలో 300 %ఎశ్రీ% నీళ్లు పోసి ప్రతి అటుకు తడిచేలా బాగా కలిపి పావుగంటసేపు పక్కన పెట్టుకోండి. ఎక్కువ నీళ్లు పోశారంటే ముద్ద అయిపోతుంది. -తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి అందులో 3 టేబుల్ స్పూన్ ఆయిల్ పోసి వేడి చెయ్యండి. -ఆయిల్ వేడెక్కిన తర్వాత అందులో పావు కప్పు పల్లీలు వేసి తక్కువ మంట మీద ఎర్రగా వేపుకోవాలి. వేగిన పల్లీలను ఓ ప్లేట్ లోకి తీసి పక్కనపెట్టుకోండి.

-తర్వాత అదే నూనెలో 1 టీస్పూన్ ఆవాలు వేసి చిటపటలాడేదాకా వేగాక అందులో 1 టీస్పూన్ జీలకర్ర, 2 పచ్చిమిర్చి సన్నని తరుగు,రెండు చిటికెళ్ల ఇంగువ,2 రెమ్మల కరివేపాకు వేసి వేపుకోవాలి. -తర్వాత అందులో రెండు ఉల్లిపాయల సన్నని తరుగు వేసి 2 నిమిషాలు వేపుకోవాలి. ఉల్లిపాయలు మరీ మెత్తబడేదాకా వేపకూడదు. -తర్వాత అందులో చెక్కు తీసి చిన్నగా కట్ చేసిన 1 బంగాళదుంప ముక్కలు, చిటికెడు పసుపు, సరిపడా ఉప్పు, ముప్పావు టీస్పూన్ చక్కెర వేసి బంగాళదుంప ముక్కల్లో పచ్చివాసన పోయేదాకా వేపుకోవాలి. -తర్వాత అందులో 3 టేబుల్ స్పూన్ల నీళ్లు పోసి బాగా కలిపి మూతపెట్టి మీడిమం మంటమీద మగ్గనివ్వాలి. దీనికి 7-8 నిమిషాల సమయం పడుతుంది.

-తర్వాత అందులో తడిపి ఉంచుకున్న అటుకులు వేసి మొత్తం కలిసేలా కలుపుకోవాలి. -తర్వాత పాన్ అంచుల వెంట 3 టేబుల్ స్పూన్ల నీళ్లు పోసి కదపకుండా మూతపెట్టి మీడిమం మంటమీద 5-6 నిమిషాలు అలా వదిలేయండి. -తర్వాత స్టవ్ ఆపేసి అందులో వేయించుకున్న పల్లీలు, కొత్తిమీర తరుగు, నిమ్మరసం పిండి బాగా కలపండి. అంతే కంద పోహా రెడీ.

## కూరగాయలే అవసరం లేని రాయలసీమ స్పెషల్ ఎండుమిర్చి పప్పు..





రాయలసీమ అంటే చాలామందికి అక్కడివాళ్లు చేసే మర్యాదలు, ఫ్యాక్షన్ వంటివి మనసులో మెదలుతూ ఉంటాయి. ఇప్పుడైతే అక్కడ ఫ్యాక్షన్ కనుమరుగైందని చెప్పొచ్చు. రాయలసీమ అంటే వంటలకు కూడా చాలా చాలా ఫేమస్. రాయలసీమలో పుట్టినవాళ్లకి మిగతా ప్రాంతం వాళ్లకన్నా కొంచెం ఎక్కువగానే పౌరుషం ఉంటుందని సహజంగా అంటుంటారు. అయితే చాలామంది సీమ ప్రజలు దీనికి తాము తినే ఫుడ్ కారణమని కూడా చెబుతుంటారు. రాయలసీమలో చాలామంది తరుచుగా తినే ఎండుమిర్చి పప్పు మీరెప్పుడైనా తిన్నారా? తినకపోతే ఖచ్చితంగా ట్రై చేసి తీరాల్సిందే. అన్నం లేదా జొన్న రొట్టెలలో రాయలసీమ స్టైల్ లో తయారుచేసే ఎండుమిర్చి పప్పుని కలుపుకుని తింటుంటే స్వర్గమే. రాయలసీమ స్పెషల్ ఎండుమిర్చి పప్పు ఇంట్లోనే తయారుచేసుకోడానికి కావలసిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

ఎండుమిర్చి పప్పు తయారీకి కావలసిన పదార్థాలు -ఆయిల్ -కందిపప్పు -చింతపండు -ఉల్లిపాయ -ఎండుమిర్చి -ఆవాలు -ధనియాలు -వెల్లుల్లి -శెనగపప్పు -మినపప్పు -జీలకర్ర -పసుపు -చింతపండు -కరివేపాకు -కొత్తిమీర.

ఎండుమిర్చి పప్పు తయారీ విధానం -ముందుగా కుక్కర్ 1 టేబుల్ స్పూన్ ఆయిల్ వేడి చేసి అందులో అరకప్పు కండిపప్పు వేసి మంచి సువాసన వచ్చేదాకా వేయించండి. -తర్వాత అందులో 1 ఉల్లిపాయ తరుగు, అర టీస్పూన్ జీలకర్ర, పావు టీస్పూన్ పసుపు, కొద్దిగా చింతపండు, 10-12 కారంగా ఉండే ఎండుమిర్చి ముక్కలు వేసి వేయించండి.

-కొద్దిగా ఉల్లిపాయలు,ఎండుమిర్చి వేగినత తర్వాత అందులో రెండున్నర కప్పుల నీళ్లు పోసి మూతపెట్టి మీడియం మంటమీద 5 విజిల్స్ వచ్చేదాకా ఆగండి. -తర్వాత మూతతీసి దానిని పప్పు గుత్తితో మెత్తగా మాష్ చేయాలి. -తర్వాత స్టవ్ మీద బాండీ పెట్టి అందులో 2 టేబుల్ స్పూన్ల నెయ్యి లేదా నూనె వేడి చేసి అందులో పావు చెంచా మెంతులు వేసి ఎర్రగా వేయించాలి. -మెంతులు వేగి తర్వాత అందులో అర టీస్పూన్ ఆవాలు, అర టీస్పూన్ నలిపిన ధనియాలు, 5 కచ్చిపచ్చిగా దంచిన వెల్లుల్లి, 1 టీస్పూన్ శెనగపప్పు, 1 టీస్పూన్ మినపప్పు, అర టీస్పూన్ జీలకర్ర, 1 రెబ్బ కరివేపాకు వేసి తాళింపు ఎర్రగా వేపుకోవాలి. -తర్వాత మెత్తగా మాష్ చేసిన పప్పుని తాళింపు బాండీలో వేసుకొని,ఇందులోని రుచికి సరిపడా ఉప్పు వేసి బాగా కలపండి. -తర్వాత కొద్దిగా కొత్తిమీర చల్లి దించుకోవడమే. అంతే ఎండుమిర్చి పప్పు రెడీ. పప్పు మరీ గట్టిగా అనిపిస్తే కొంచెం వేడి నీళ్లు కలుపుకోండి.

## అలేఖ్య చిట్టి పికిల్స్ చికెన్ పచ్చడి ఎలా చేసుకోవాలో తెలుసా?



చికెన్ పచ్చడి తయారీకి కావాల్సిన పదార్థాలు బోన్‌లెస్ చికెన్ - 1 కేజీ నూనె - 1/2 కేజీ అల్లం వెల్లుల్లి పేస్ట్ - 5 టేబుల్ స్పూన్లు ఉప్పు - 50 గ్రాములు పసుపు - 1 టీ స్పూన్ కారం - 50 గ్రాములు (లేదా మీ రుచికి తగినంత) మెంతి పొడి - 1 టేబుల్ స్పూన్ ఆవాల పొడి - 2 టేబుల్ స్పూన్లు నిమ్మరసం - 3 టేబుల్ స్పూన్లు వెల్లుల్లి రెబ్బలు - 8-10 (చిన్నగా కట్ చేసుకోవాలి) కరివేపాకు - కొద్దిగా ఆవాలు - 1 టీ స్పూన్

చికెన్ పచ్చడి తయారీ విధానం: చికెన్ పచ్చడి తయారీకి ముందుగా మంచి, బోన్ లెస్ చికెన్ తీసుకోవాలి. ఈ చికెన్‌ను శుభ్రంగా కడుక్కొని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. ముక్కలన్నీ సమాంతరంగా ఉండేలా చేసుకోవాలి. అలాంటప్పుడే చికెన్ పచ్చడి తయారైన తరువాత ముక్కలు సరిగ్గా దంతాల కింద తగులుతాయి. అలాగే తిన్న ఫీలింగ్ కలుగుతుంది.

ఇప్పుడు ఒక గిన్నె తీసుకొని చిన్న చిన్నగా కట్ చేసుకున్న చికెన్ ముక్కలను అందులో వేసుకోవాలి. ఇప్పుడు అందులో ఉప్పు, పసుపు వేసుకొని బాగా కలుపుకొని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక మందపాటి కడాయి తీసుకొని అందులో చికెన్ వేపుకోవడానికి సరిపడా నూనె పోసుకోవాలి. నూనె బాగా వేడయ్యాక.. అందులో చికెన్ ముక్కలను వేసుకొని వేయించుకోవాలి. ఆ చికెన్ ముక్కలు దోరగా, క్రిస్పీగా ఉండే విధంగా వేయించుకోవాలి.

ఇప్పుడు అదే నూనెలో ఆవాలు వేసుకోవాలి. ఆవాలు చిటపటలాడిన తరువాత అందులో కరివేపాకు, వెల్లుల్లి రెబ్బలు వేసుకోవాలి. ఆ తరువాత అల్లం పేస్ట్ వేసుకొని, అది పచ్చి వాసన పోయే వరకు బాగా వేయించుకోవాలి.

ఇప్పుడు అందులో ఫ్రై చేసి పెట్టుకున్న చికెన్ ముక్కలను వేసుకోవాలి. అలాగే ఇప్పుడు దానిపై ఉప్పు, కారం, మెంతుల పొడి, ఆవాల పొడి వేసుకొని బాగా కలుపుకోవాలి. ఆ మసాలాలు అంతా చికెన్‌కు పట్టుకునే విధంగా బాగా కలుపుకుంటూ ఉండాలి. ఆ తరువాత దానిపై ఒక నిమ్మకాయను కోసి దాని రసాన్ని పోసుకోవాలి. ఇప్పుడు మరోసారి బాగా కలిపి గ్యాస్ ఆఫ్ చేసుకొని పచ్చడిని కిందకు దించుకోవాలి. పచ్చడి పూర్తిగా చల్లారిన తరువాత దానిని ఒక సీసాలో నిల్వ చేసుకోవాలి. అంతే ఎంత రుచికరమైన అలేఖ్య చిట్టి పికిల్స్ ఫేమస్.. చికెన్ పచ్చడి సిద్ధమైనట్లే. ఈ స్టోరీలో మేము ఎవరినీ కించపరచడం లేదు. కేవలం వినోదం కోసం, మరియు మీకు చికెన్ పచ్చడిని ఎలా చేసుకోవాలి అనేది వివరించాము అంతే. ఇది కేవలం ఎడ్యుకేషన్ పర్పస్ కోసం మాత్రమే. ఎవరినీ కించపరిచేందుకు కాదు.

# సినిమా న్యూస్




## బంపరాఫర్ కొట్టేసిన మిల్కీ బ్యూటీ




మిల్కీ బ్యూటీ తమన్నా అందం, తన టాలెంట్ గురించి కొత్తగా చెప్పుకోనక్కర్లేదు. సౌత్ లోని స్టార్ హీరోలందరితో కలిసి నటించిన తమన్నా భాటియా గత కొంత కాలంగా చెప్పుకోదగ్గ సినిమాలేమీ చేయలేదు. తన డ్యాన్సులతో ఎంతో ఫేమస్ అయిన తమన్నా, కొన్ని స్పెషల్ సాంగ్స్ లో కాలు కదిపి అందరినీ అలరిస్తూ వస్తున్న సంగతి తెలిసిందే. గత కొంతకాలంగా తమన్నా విజయ్ వర్మతో లవ్ లో ఉ ందని, రీసెంట్ గానే వారి లవ్ బ్రేకప్ అయిందని వార్తలు వస్తున్న నేపథ్యంలో ఇప్పుడు తమన్నాకు లక్ కలిసొస్తుందని సోషల్ మీడియాలో వార్తలొస్తున్నాయి. దానికి కారణం నో ఎంట్రీ2 లాంటి పెద్ద ప్రాజెక్టులో తమన్నా హీరోయిన్ గా సంతకం చేయడమే. అలాంటి ప్రిస్టీజియస్ ప్రాజెక్టులో భాగం కావడం తమన్నా అదృష్టమే అంటున్నారు. తమన్నా కెరీర్ ఫినిష్ అయిపోయిందని, ఇక ఆమెకు స్పెషల్ సాంగ్ లో ఆఫర్లు తప్పించి ఇంకేం రావని అందరూ అనుకున్నారు. అలాంటి స్థాయి నుంచి ప్రామిసింగ్ ప్రాజెక్టుల్లో ఆఫర్లు అందుకునే స్థాయికి చేరుకుంది తమన్నా ఇప్పుడు. తమన్నా నటించిన ఆజ్ కీ రాత్, కావాలయ్యా సాంగ్స్ సోషల్ మీడియాలో బాగా వైరల్ అవడంతో తమన్నా టాలెంట్ గురించి అందరికీ తెలిసింది. దాంతో పాటూ తమన్నా నుంచి గతేడాది వచ్చిన తమిళ సినిమా అరణ్మనై కూడా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. ఇక తమన్నా తాజా చిత్రం ఓదెల2 పై కూడా మంచి అంచనాలున్నాయి. ఈ సినిమాలో తమన్నా పెర్ఫార్మెన్స్ గురించి అందరూ చాలా గొప్పగా చెప్తున్నారు. ఓదెల2 తర్వాత తమన్నాకు మంచి అవకాశాలొస్తాయని అందరూ ముందు నుంచి చెప్తూనే ఉ న్నారు. దానికి తోడు తమన్నా తన అప్పియరెన్స్ తో ఎప్పుడూ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గానే నిలుస్తూ ఉంటుంది. ఇక నో ఎంట్రీ విషయానికొస్తే ఈ సినిమాలో నో ఎంట్రీ మూవీ లో ఉన్నట్టు అనిల్ కపూర్, సల్మాన్ ఖాన్ లాంటి స్టార్ క్యాస్టింగ్ లేకపోయినా ఈ సినిమా కూడా ఓ గొప్ప ప్రాజెక్టు అవుతుందని అందరూ భావిస్తున్నారు. తమన్నా సెలెక్ట్ చేసుకుంటున్న ప్రాజెక్టులు ప్రామిసింగ్ గా ఉండటంతో ఫ్యాన్స్ ఆ సినిమాల కోసం వెయిట్ చేస్తూ, ఆమె మళ్లీ వరుస సినిమాలు చేస్తున్నందుకు సంతోషిస్తున్నారు.

## అందుకే లైమ్ లైట్ లో ఉండలేకపోయా!



బెంగుళూరు డేస్ మూవీతో ఒక్కసారిగా సౌత్ లో సెన్సేషన్ అయిన నజ్రియా నాజిమ్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. తమిళ, మలయాళ భాషల్లో ఎన్నో సినిమాలు చేసిన నజ్రియా రాజా రాణి సినిమాతో తెలుగు ఆడియన్స్ కు కూడా మరింత దగ్గరైంది. రాజా రాణి సినిమాతో నజ్రియాకు వచ్చిన ఫేమ్, పాపులారిటీ అంతా ఇంతా కాదు. ఆ సినిమా వల్ల నజ్రియాకు ఎన్నో ఆఫర్లు వచ్చాయి.సూక్ష్మదర్శిని అనే ఓటీటీ ఫిల్మ్ లో ఆఖరిగా కనిపించిన ఈ మలయాళ నటి గత కొన్ని నెలలుగా అసలు సోషల్ మీడియాలో కూడా కనిపించడం లేదు. నజ్రియా గతేడాది డిసెంబర్ లో ఆఖరిగా సోషల్ మీడియాలో కనిపించింది. అప్పట్నుంచి ఆమె లో ప్రొఫైల్ మెయిన్‌టెయిన్ చేస్తూ ఎవరికీ అందుబాటులో లేదు. తాజాగా ఆ విషయాన్ని ప్రస్తావిస్తూ నజ్రియా సోషల్ మీడియాలో ఓ లెటర్ ను పోస్ట్ చేసింది. తాను లైఫ్ లో కొన్ని స్ట్రగుల్స్ పడుతున్నానని, పర్సనల్ ఛాలెంజెస్ వల్ల లైమ్ లైట్ లో ఉండలేకపోయానని చెప్పిన నజ్రియా తన 30వ బర్త్ డే, న్యూ ఇయర్ సెలబ్రేషన్స్, సూక్ష్మదర్శిని సక్సెస్ సెలబ్రేషన్స్ లో పాల్గొనలేకపోయినందుకు క్షమాపణలు కోరింది. ఈ టైమ్ లో తనకు ఎంతో మంది కాల్స్ చేసినా రెస్పాండ్ అవలేదని, తన పరిస్థితి బాలేనందునే తాను ఎవరికీ రెస్పాండ్ కాలేకపోయినట్టు నజ్రియా రాసుకొచ్చింది.దీంతో ఇప్పుడు సోషల్ మీడియాలో ఎన్నో వార్తలు వినిపిస్తున్నాయి. కొన్ని నెలలుగా నజ్రియా మానసిక పరిస్థితి బాలేదని కొందరంటుంటే, ఆమెకు అబార్షన్ అయిందని, దాని వల్ల నజ్రియా మానసికంగా చాలా కుంగిపోయి బయటకు రావడం లేదని మరికొందరు పోస్ట్ చేస్తున్నారు. అయితే వీటిలో దేని గురించీ నజ్రియా చెప్పలేదు. నజ్రియా లో ప్రొఫైల్ మెయిన్ టెయిన్ చేయడానికి గల పూర్తి కారణాన్ని వెల్లడించింది లేదు. కేవలం ఫ్యాన్స్ కు క్షమాపణలు చెప్పడానికి మాత్రమే ఆ పోస్ట్ ను చేసింది. ఆ పోస్ట్ చూసిన ఆమె ఫ్యాన్స్ నజ్రియా త్వరగా కోలుకుని మళ్లీ నార్మల్ అవాలని కోరుకుంటున్నారు.

## ట్రెడిషనల్ టచ్ లో దిశా పటాని హై గ్లామర్ ట్రీట్



బాలీవుడ్ గ్లామర్ డాల్ దిశా పటానీ ఎంత స్టైలిష్‌గా ఉ ండాలో మరోసారి నిరూపించింది. తాజాగా ఆమె ఓ ఈవెంట్ కు హాజరైన సమయంలో ధరించిన ఆరెంజ్ కలర్ ఔట్‌ఫిట్ ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. అందమై న చీరకు మ్యాచింగ్ బ్లౌజ్, డీప్ నెక్ డిజైన్‌తో క్లాసీగా, మోడరన్‌గా కనిపించిన దిశా పటానీ లుక్కు నెటిజన్లను ముగ్ధులను చేస్తోంది. ఈ ఫొటోల్లో దిశా కవర్ చేసిన ఎక్స్‌ప్రెషన్స్, ఆమె హుందా చిరునవ్వు చూసిన వారెవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అందంతో పాటు స్టైల్‌కు ప్రాధాన్యత ఇచ్చే దిశా.. ఈసారి తన గ్లామర్ టచ్తో ఆకట్టుకుంది. కేప్ షైను వర్క్ ఉన్న ఈ దుస్తులు ఆమెపై ఎంతో గ్రేస్‌ని చూపించాయి. జ్యూవెలరీ, వేవీ హేర్ స్టైల్‌తో ఆమె లుక్ మరింత మెరిసిపోయింది. దిశా పటానీ కెరీర్ విషయానికొస్తే.. మోడలింగ్‌తో తన ప్రయాణం మొదలుపెట్టి, 'లోఫర్' సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఆ తర్వాత బాలీవుడ్‌కు వెళ్లిన దిశా, 'ఎమ్.ఎస్.ధోనీ: ది అన్‌టోల్డ్ స్టోరి', 'బాఘీ 2', 'మలంగ్', 'ఏక్ విలన్ రిటర్న్స్' వంటి సినిమాల్లో నటించి స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. ఆమె స్టంట్స్, డ్యాన్స్‌లు కూడా యువతలో మంచి ఫాలోయింగ్ తెచ్చాయి. ప్రస్తుతం దిశా పటానీ పాన్ ఇండియా ప్రాజెక్ట్స్ మీద దృష్టి పెట్టింది. ప్రభాస్‌తో 'కల్కి 2898 ఏ.డి.'లో కూడా ఆమె కీలక పాత్రలో కనిపించిన విషయం తెలిసిందే. ఆమె నటనతో పాటు గ్లామర్ అందాల గురించి కూడా సోషల్ మీడియాలో నిత్యం చర్చ జరుగుతూనే ఉంటుంది. ఇప్పుడు వచ్చిన ఈ ఫొటో షూట్ కూడా దిశా హాట్ ఇమేజ్‌ను మరింత పెంచేసింది. ఇక ఈ లుక్స్ చూసిన నెటిజన్లు "ఫైర్!", "అందానికి నిర్వచనం ఈమె", "ఎక్స్‌ప్రెషన్‌లో క్లాస్", అంటూ కామెంట్స్ పెట్టుతున్నారు.

## కొత్త మార్గంలో రష్మిక అడుగులు..!






నేషనల్ క్రష్ రష్మిక మందన్న వరుస విజయాలను సొంతం చేసుకుంది. యానిమల్, పుష్ప 2, ఛావా సినిమాలతో బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయాలను సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. ఇటీవల సల్మాన్ ఖాన్‌తో నటించిన సికిందర్ సినిమా నిరాశ పరచినా కూడా రష్మిక క్రేజ్ ఏమాత్రం తగ్గలేదు. ఆమె ఓకే చెప్పాలే కానీ బాలీవుడ్ నుంచే కాకుండా అన్ని భాషల సినిమా ఇండస్ట్రీ నుంచి ఒకేసారి అర డజను సినిమా ఆఫర్లు ఆమె ముందు ఉంటాయి. అంతటి క్రేజ్, స్టార్‌డంను దక్కించుకున్న రష్మిక మందన్న ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో కొత్తగా అడుగులు వేస్తూ, తనను తాను జనాలకు కొత్తగా చూపించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటి వరకు ఏ ఇండియన్ స్టార్ కూడా భాగస్వామ్యం కాని టెర్రిబ్లీ టైనీ టేల్స్‌తో జత కలిసింది. ఇండియాలో వారిని పరిచయం చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఒక ఆసక్తికర పోస్ట్‌ను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. చిన్న చిన్న కథలు చెప్పడం కోసం తాను ఎప్పుడూ ఆసక్తిగా ఉంటాను అని, అయితే ఆ కథలను చెప్పడం అనేది టెర్రిబ్లీ టైనీ టేల్స్ ద్వారా చాలా ఈజీ అంటూ రష్మిక మందన్న చెప్పుకొచ్చింది. తన సొంత స్టోరీ ఒకటి క్రియేట్ చేసి యానిమేటెడ్ అవతార్‌లతో రష్మిక షేర్ చేసింది. ఆ పోస్ట్‌లో ఉన్నది విజయ్ దేవరకొండ అంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్న వారు చాలా మంది ఉన్నారు. మొత్తానికి సినిమా ఇండస్ట్రీలో వరుస విజయాలతో దూసుకు పోతున్న రష్మిక మందన్న సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. మిలియన్‌ల కొద్ది ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న రష్మిక మందన్న ఎన్నో కమర్షియల్ యాడ్స్‌లో నటించడం ద్వారా, పలు బ్రాండ్స్‌కి అంబాసిడర్‌గా వ్యవహరించడం ద్వారా కోట్ల రూపాలయను సొంతం చేసుకుంటున్న విషయం తెల్సిందే. ఇప్పుడు కొత్త జర్నీని మొదలు పెట్టి రష్మిక ఎంతో మంది సెలబ్రెటీలకు మార్గం సుగమం చేసింది.

ఈమధ్య కాలంలో టైనీ టేల్స్ అనేది బాగా పాపులారిటీని సొంతం చేసుకున్నాయి. అందుకే రష్మిక ఈ దారిలో నడిచేందుకు గాను గ్రీన్ సిగ్నల్ ఇచ్చి ఉంటుందని సమాచారం. సికిందర్ సినిమాతో నిరాశ పరచిన రష్మిక మందన్న ఇదే ఏడాదిలో కుబేరా, ది గర్ల్ ఫ్రెండ్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నాయి. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్ హీరోగా రూపొందిన కుబేరా సినిమా విడుదలకు ముస్తాభవుతోంది. ఇప్పటికే సినిమా ప్రమోషనల్ కార్యక్రమాలు మొదలు అయ్యాయి. నాగార్జున కీలక పాత్రలో నటించడం ద్వారా ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. రష్మిక మందన్న హీరోయిన్ ఓరియంటెడ్ కాన్సెప్ట్‌తో ది గర్ల్ ఫ్రెండ్ సినిమాతో రాబోతుంది.

Printed, Published and Owned by PENAGONDA SATHISH, Karimnagar (Dist.), Telangana-505001, Editor: PENAGONDA SATHISH. RNI.No. T/TG/2024/0523/7229/1544 Cell: 8333818121, email: akankshanewsdaily@gmail.com